## భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం




16లో.. మంత్రి సీతక్క




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 10, మార్చి 2025 | 16 పేజీలు


2 లో..



## మమ్మల్ని అడ్డుకునే
# మగాడు ఎవడు

**మాదిక్కడ సమాంతర ప్రభుత్వం**

**అనుమతులు లేకున్నా భవనాలు కడతాం**

**కలెక్టర్ సాబ్.. జర దేఖోజీ..!**

**పట్టాబుక్, నాలా కన్వర్షన్ లేకుండానే వెలసిన భవంతి**

**అగ్రి ల్యాండ్‌లో శరవేగంగా స్కూల్ నిర్మాణం**

**చోద్యం చూస్తున్న అధికారులు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రభుత్వ నిబంధనలు సామాన్యులకే వర్తిస్తాయా...? బడా బాబులు ఎలాంటి రూల్స్ పాటించకున్నా ఫర్వాలేదా..? జనగామ జిల్లాలోని ఓ స్కూల్ నిర్మాణ తీరును చూస్తే ఇది నిజమే అనిపిస్తోంది... వ్యవసాయ భూమిలో ఉన్నట్టుండి ఓ పెద్ద భవనం వెలసింది. ప్రధాన రహదారి పక్కనే ఎకరా స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద భవన నిర్మాణం తుది దశకు చేరింది. కానీ ఇంతవరకు ఆ అక్రమ నిర్మాణంపై అధికారులెవరూ కూడా ఎలాంటి చర్యలకు పూనుకోలేదు. వారి తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఈ విషయంలో లక్షల రూపాయలు చేతులు మారడం వల్లే అక్రమ నిర్మాణం యథేచ్ఛగా సాగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. జనగామ - హన్మకొండ ప్రధాన రహదారిలో లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామపంచాయతీ పరిధిలో చాలా సంవత్సరాలుగా మిషనరీ హాస్పిటల్ నడిపిస్తున్నారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో

2 లో..



## వరంగల్‌కు
# మొండిచేయి

**ఆశ పడి బంగ పడ్డ నేతలు..**

**రాష్ట్రంలో చక్రం తిప్పే నేత కరువు...**

**జిల్లా కాంగ్రెస్ లో ఎవరికి వారే యమునా తీరే ..**

**అందరూ సీనియర్ నాయకులే**

**చెప్పడానికే వరంగల్ జిల్లా నుండి అన్ని యాత్రలు మొదలు...**

**అస్సలు కాడ మాత్రం వెనకే...**

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త : ఓరుగల్లులో టీచర్ ఎమ్మెల్సీ వేడి తగ్గకముందే.. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ షెడ్యూల్.. రావడంతో మరోసారి పొలిటికల్.. హీట్! మొదలైన విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం నుండి ఉత్కంఠ భరితంగా ఎదురు చూసిన నేతలకు షాదగోపం దక్కింది. ఆశ పడి ఎదురు చూసిన నేతలకు నిరాశే ఎదురైంది. మొదటి నుండి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఎవరికి వారే యమునా తీరే . ఎవరికి వారే రాష్ట్రం ,కేంద్ర నాయకులు తీరా పదవుల పంపకాల్లో నిట్టూర్పే. రాష్ట్రం లో చక్రం తిప్పే నేత లేక పోవడం కారణం అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మార్చి 29న శేరి సుభాష్ రెడ్డి, మహమూద్ అలీ, ఎగ్గె మల్లేశం, సత్యవతి రాథోడ్, మిర్జా రియాజుల్ హసన్ పదవీ కాలం ముగుస్తోంది. దీంతో ఉమ్మడి వరంగల్!! జిల్లాలో అధికార పార్టీ కాంగ్రెస్ నేతలు ఇన్ని రోజులు అవకాశం కోసం ఎదురుచూశారు.

# తగ్గేదేలే!

రేషన్ దందాకు కేరాఫ్ అడ్రస్ భూపాలపల్లి నియోజకవర్గం..

జిల్లాలో భారీగా రీసైక్లింగ్ ..

అక్రమంగా మిల్లులకు తరలుతున్న రేషన్ బియ్యం..!

రేషన్ దుకాణాల మాటున సాగుతున్న రేషన్ అక్రమ దందా

ఉడత భక్తిగా పట్టుకున్నట్లు చేస్తున్న అధికారులు..!

రేషన్ అక్రమ రవాణా వెనుక ఉన్న జిల్లా అధికారి ఎవరు..?

జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టిసారించాలని ప్రజలు వేడుకోలు..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో: బీద ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న రేషన్ బియ్యం దళారుల మూలంగా వారికి అందకుండా రేషన్ మిల్లులకు సాగుతుందనేది జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జోరుగా చర్చసాగుతోంది. కాగా రేషన్ బియ్యంను అక్రమంగా మిల్లర్లకు తరలిస్తు తమ వ్యాపారాలను మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లేలా ఓ జిల్లా స్థాయి అధికారి వారికి అండదండలుగా ఉంటూ రేషన్ బియ్యంను పక్కదారి పట్టించేలా..




2 లో..

## ఎల్ఆర్ఎస్‌పై అవగాహన



16లో..

**ఈనెల 31లోగా దరఖాస్తుకు రుసుము చెల్లించిన వారికే రాయితీ**

**దరఖాస్తుల ప్రక్రియ**

**వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఆదివారం గూగుల్ మీట్ ద్వారా ఆదేశించిన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం..

# మమ్మల్ని అడ్డుకునే మగాడు ఎవడు




**మొదటిపేజీ తరువాయి**

ఈ హాస్పిటల్ ప్రాంగణంలోనే కొన్నేళ్లుగా సెయింట్ ఆన్స్ ప్రైమరీ స్కూల్ నిర్వహిస్తున్నారు. ఇక్కడే కొన్ని ఎకరాల వ్యవసాయ భూమి కూడా ఉంది. ఇందులో ఇంతకుముందు వ్యవసాయం చేసేవారు. సుమారు ఏడాది క్రితమే ఈ మిషనరీకి సంబంధించిన ఎకరా స్థలంలో హైస్కూల్

నిర్మాణ పనులు ప్రారంభించారు. జీ ప్లస్ టు భవన నిర్మాణ పనులను చేపడుతుండగా.. ఆ పనులు ఇప్పుడు తుది దశకు చేరుకున్నాయి. అంతా బాగానే ఉంది.. కానీ ఈ పనులకు ఎలాంటి అనుమతులు లేకపోవడం గమనార్హం. కనీసం సర్వే నంబర్ ప్రకారం ఇంకా పట్టా పాసుపుస్తకం కూడా రాలేదు.

**క్రాప్ ల్యాండ్ అయినప్పటికీ..:**

ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న స్థలం ఇంతకుముందు వ్యవసాయ భూమిగా ఉండేది. ప్రస్తుతం రికార్డుల్లోనూ వ్యవసాయ భూమిగానే ఉంది. ఇందులో నిర్మాణం చేపట్టాలంటే ముందుగా నాలా కన్వర్షన్ చేయించాల్సి ఉంటుంది. ఆ తరువాత ఎంత స్థలంలో భవన నిర్మాణం చేయదలిచామో దరఖాస్తులో నమోదు చేసి బిల్డింగ్ నిర్మాణానికి అనుమతులు తీసుకోవాలి. ప్రభుత్వం నుంచి అనుమతులు మంజూరయ్యాకే నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. కానీ సెయింట్ ఆన్స్ పేరుతో నిర్మిస్తున్న ఈ స్కూల్ నిర్మాణానికి అలాంటి నిబంధనలేమీ పాటించలేదు. నాలా కన్వర్షన్ చేయించుకోలేదు. కనీసం పట్టా పాసు పుస్తకం కూడా రాలేదు. కన్వర్షన్ వచ్చాక బిల్డింగ్ నిర్మాణానికి అనుమతులు తీసుకోవాల్సి ఉండగా.. నిర్మాణం పూర్తయ్యాకే అన్ని అనుమతులు తీసుకుంటామని స్కూల్ నిర్వాహకులు చెప్పడం విడ్డూరం. అనుమతుల కోసం దరఖాస్తు చేశామని, అనుమతి రాగానే నాలా కన్వర్షన్, అనుమతులకు సంబంధించిన రుసుము చెల్లిస్తామని చెబుతున్నారు. బిల్డింగ్ కట్టాక అనుమతులు తెచ్చుకోవడం ఏమిటనేది హాస్యాస్పదంగా కనిపిస్తోంది.

**భారీ స్థాయిలో ముడుపులు..?**

చిన్నపాటి నిర్మాణం చేపడితేనే అనుమతులు ఉన్నాయా? లేవా? అంటూ హడావుడి చేసే అధికారులు ఇంత పెద్ద భవన నిర్మాణం జరుగుతుంటే అటు వైపు చూడకపోవడం గమనార్హం. ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మూడంతస్తుల భారీ నిర్మాణం


గ్రామ పంచాయితీ కార్యాలయము,
అక్రమ నిర్మాణము నోటీసు
St. Anns School Building

చేపడుతుంటే ఆపే ప్రయత్నం ఎవరూ చేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ పనుల వెనుక అధికారుల అండదండలు మెండుగా ఉన్నట్లు వినికిడి. అక్రమ నిర్మాణానికి సహకరించేందుకు పంచాయతీ, రెవెన్యూ అధికారులకు భారీ స్థాయిలో ముడుపులు అందినట్లు ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై బయట అనేక విమర్శలు వస్తుండడంతో నెల్లుట్ల గ్రామపంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి మార్చి 4న స్కూల్ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు. కేవలం 15రోజుల్లో వివరణ ఇవ్వాలని కోరుతూ నామమాత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఈ వ్యవహారంలో కలెక్టర్ జోక్యం చేసుకుని అవినీతికి పాల్పడిన అధికారులపై, అక్రమంగా భవనం నిర్మిస్తున్న నిర్వాహకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. తగు విచారణ అనంతరం అవినీతి ఉన్నత స్థాయి అధికారులపై కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# తగ్గేదేలే..!?

**మొదటిపేజీ తరువాయి**

ఎప్పటికప్పుడూ కార్యచరణా సాగిస్తు ఉన్నట్లు తెలుస్తోంది. అతడు జిల్లాలో విధుల్లో చేరిన కొన్ని నెలల నుండే ఈ దందాకు, అక్రమదారులకు, దళారులకు అండగా నిలుస్తుండడం గమనార్హం. జిల్లాలో అడపదడపా ఉడుత భక్తి వలె రేషన్ బియ్యం అక్రమ రవాణాను పట్టుకుంటున్న అధికారులు పూర్తి స్థాయిలో వారెవరో తెలిసినా కానీ నియంత్రించలేక పోతున్నారనేది మీమాంస. ఇప్పటికే కొంతమంది మిల్లర్లు అధికారులను ప్రశ్నించకుండా, అడ్డుపడకుండా మాదందా సాగేలా మ్యానేజ్ చేసుకున్నామని, ఇక ఎవరితో మాకేంటి అని తగ్గేదేలే అన్నట్లుగా రేషన్ బియ్యంను తరలిస్తున్న, తరలించుకుంటున్న సంబంధిత మిల్లర్ల నిర్వాహకులు బాహటంగా చెప్పుకోవడం గమనార్హం. ఏ లారీ ఎప్పుడు వెళ్లాలో, ఎప్పుడు వెళ్ల కూడదో రవాణా పట్ల ఆ అధికారి కనుసన్నల్లోనే రేషన్ బియ్యం అక్రమ రవాణా సాగుతున్నట్లు జోరుగా చర్చసాగుతుంది. రేషన్ దుకాణాలకు రేషన్ బియ్యం వచ్చిందే తరువాయి డీలర్లు ఏమాత్రం లబ్ధిదారులను దుకాణాలను రానివ్వకుండా వారికి సంబంధించిన మొబైల్‌కు ఓటీపిలను చేరవేస్తూ వారి నుండి అధికారికంగా బియ్యం కొనుగోలు చేస్తున్నట్లు చేస్తూ వారి గూగుల్ పే, ఫోన్ పే నెంబర్లకు కిలోకు రూ.10 చొప్పున వారికి ఆన్‌లైన్ రూపేనా చెల్లిస్తూ ఎవరి కంటా కనబడకుండా జాగ్రత్తపడుతున్నారు. అంతేగాకుండా గ్రామాలల్లో ఇంటింటా రేషన్ బియ్యంను కొనుగోలు చేస్తూ ప్రజల వద్దకే పాలన లాగా రేషన్ బియ్యంను కొనుగోలు చేస్తూ కిలోకు రూ.10నుండి రూ.13చొప్పున అందజేస్తూ దళారీలు పోటాపోటీగా కొనుగోలు చేస్తూ ఒక దగ్గర నిల్వ చేస్తూ అంత నిల్వ అయినాక డిసిఎం, ఇతరత్రా వాహనాల ద్వారా అక్రమ రవాణా సాగిస్తున్నారు. దీంతో కొంతమంది రేషన్ బియ్యం తిననివారు మాకేంటీలే ఎవరు ఎక్కడ పోతే ఏంది మాకైతే డీలర్ ప్రతి నెల డబ్బులు చెల్లిస్తున్నాడు కదా, నిత్యావసరాలకు ఉపయోగించుకుందాం అంటూ గమ్మున ఉండడంవిశేషం. దీన్నే అలుసుగా తీసుకుంటున్న రేషన్ డీలర్లు, దళారీ దందదారులు తమ వ్యాపారాలను మరింత విస్తరింపజేస్తున్నారు. దీన్ని నియంత్రించాల్సిన సంబంధిత శాఖల అధికారులు మాత్రం ఏమి పట్టనట్లు వ్యవహరించడంతో తమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోందనే చెప్పుకోవచ్చు. రేషన్ అక్రమదందాపై జిల్లా కలెక్టర్ సార్ ప్రత్యేక దృష్టి సారించి ముఖ్యంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లో సాగుతున్న రేషన్ అక్రమ దందాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బీద ప్రజలకు అందుతున్న రేషన్ బియ్యంను పారదర్శకంగా అందేలా సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ఎల్.ఆర్.ఎస్.పై అవగాహన సమావేశం

**జిల్లా రిజిస్ట్రార్ రవీందర్‌రావు**

**ఖమ్మం, మార్చి 9, ప్రభాతవార్త**

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశానుసారం ఎల్.ఆర్.ఎస్. ను అనుసరించి రిజిస్ట్రేషన్ లకు సంబంధించిన విధివిధానాలపై అవగాహనకు నేడు (సోమవారం) స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ ఎం. రవీందర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సమావేశం సోమవారం ఉదయం 9.00 గంటల నుండి చేపడుతున్నట్లు, ఇట్టి సమావేశంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్ల యజమానులు, ప్లాట్ల యజమానులు, దస్తావేజు లేఖరులు హాజరుకావాలని జిల్లా రిజిస్ట్రార్ అన్నారు. ఈ సమావేశంలో రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన అధికారులు పాల్గొని ఎల్.ఆర్.ఎస్. పై పూర్తి అవగాహన కల్పిస్తారని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తుంబూరు దయాకర్‌రెడ్డి

**రఘునాదపాలెం మార్చి 9 ప్రభాతవార్త**

రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండ గ్రామపంచాయతీలో భూక్యా శంకర్‌బుజ్జి దంపతుల పెద్ద కుమారుడు భూక్యా భావ్సింగ్ వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబురు దయాకర్ రెడ్డి గారు పాల్గొని పట్టు వస్త్రాలతో నూతన వధూవరులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈర్లపూడి మాజీ సర్పంచ్ దేవ్ సింగ్, రఘునాథ పాలెం మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ భూక్యా చిన్నయ్య నాయక్..,నీతి వెంకన్న,భూక్యా వేంగల్,భాస్కర్, రవి, క్రిష్ణ, మాల్సుర్, భీమా మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం

**ములుగు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తా : మంత్రి సీతక్క**

**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :**

ఆదివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తో కలసి రామచంద్రాపురం, జంగాలపల్లి, కాసిం దేవిపేట గ్రామాల లో వివిధ నీటి పారుదల కాలువల క్రింద భూమి కోల్పోయే రైతుల తో సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులకు మెరుగైన నష్ట పరిహారం ఇప్పించుటకు సహకరిస్తామని, రైతులు భూ సేకరణ కు సహకరించాలని కోరినారు. రామప్ప, లక్నవరం లింక్ మెయిన్ కెనాల్ వలన జంగలపల్లి, కాశీందేవిపేట రైతుల భూములకు సాగునీరు అందడం తో పాటు లక్నవరం జలాశయం పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని, రామచంద్రపురం ద్వారా వెళ్లే 1ళి, 2ళి డిస్ట్రిబ్యూషన్ కాలువల క్రింద రామచంద్రపురం, మల్లం పల్లి గ్రామాల లో వ్యవసాయ భూములకు సాగు నీరు అందుతుందని తద్వారా మెరుగైన దిగుబడి వస్తుందని, రైతులు భూ సేకరణ కు సహకరించాలని మంత్రి కోరారు. ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, ఇరిగేషన్ అధికారులు, రామచంద్రాపురం, జంగాలపల్లి, కాసిం దేవిపేట గ్రామాల రైతులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్‌కు మొండిచేయి.

గడువు ముగుస్తున్న ఎమ్మెల్సీలో సత్యవతి రాథోడ్ ఓరుగల్లు నుంచే ఉండటంతో ఈ స్థానాన్ని తిరిగి ఓరుగల్లుకే ఇస్తారనే ఆశతో ఇక్కడి లీడర్లుండేవారు. రెడ్డి, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాల నుంచి ప్రస్తుతం ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతుండటంతో ఆయా వర్గాలతోపాటు ఇతర కులాల నేతలు కూడా పెద్దల సభ సీటును ఆశించారు. పార్టీ ఓకే చెప్తే గెలుపు గ్యారంటీ కావడంతో ఎమ్మెల్యే కోటా పదవులకు డిమాండ్ పెరిగింది.

**వరంగల్‌కు మొండిచేయి...**

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు అధికార కాంగ్రెస్!! పార్టీ నుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి, గతంలో పరకాల, వరంగల్ ఎంపీ స్థానాలు ఆశించి భంగపడిన నేతగా ఎస్సీ సామాజికవర్గం నుంచి దొమ్మాటి సాంబయ్య జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలతో కలిసి టిక్కెట్!! కోసం ప్రయత్నాలు చేశారు. అంతేకాదు మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఇంఛార్జ్ నమిండ్ల శ్రీనివాస్ కూడా ఎమ్మెల్సీ టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. ఎవరికి వారే తమకు టికెట్ దక్కుతుందని అభ్యర్థులు భావించారు.

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు వీరే**

తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిలకు కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ఆదివారం ప్రకటించింది. అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, విజయశాంతి పేర్లను కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఖరారు చేశారు. ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించారు.

**బీఆర్ఎస్‌లో ఎర్రబెల్లి వర్సెస్ సత్యవతి రాథోడ్**

ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో పార్టీలవారీగా చూస్తే బీఆర్ఎస్!! పార్టీకున్న ఎమ్మెల్యేల సంఖ్య ఆధారంగా వారికి ఒక్క ఎమ్మెల్సీ స్థానం దక్కనున్నట్లు తెలుస్తోంది. ఈ పోస్ట్ కోసం ఓరుగల్లు నుంచి ఇద్దరు మాజీ మంత్రులు పోటీ పడుతున్నారు. రాష్ట్రస్థాయిలో ప్రభావం చూపే నేతగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేరు వినపడుతోంది. గులాబీ పార్టీకి కంచుకోటగా ఉండే ఓరుగల్లు నుంచి ప్రస్తుతం పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఎర్రబెల్లికి రాజకీయ శత్రువుగా భావించే కొండా సురేఖ మంత్రిగా ఉండటంతో దయాకర్ రావుకు ఏదో ఒక పదవి అనివార్యమైంది. కాగా, సత్యవతి రాథోడ్!! రెండోసారి అవకాశం కోసం ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్నారు. ఫిబ్రవరి 4న పార్టీ పెద్దలు సత్యవతి రాథోడ్!!ను కౌన్సిల్లో బీఆర్ఎస్!! విప్!!గా నియమించిన నేపథ్యంలో తిరిగి ఆమెకే అవకాశమిస్తారనే ప్రచారం జరుగుతోంది.

# పోలీసుల అదుపులో ఆరుగురు పేకాట రాయుళ్లు

**క్రైమ్ ఖమ్మం మార్చి 9 ప్రభాతవార్త :**

అజ్ఞాత వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు పేకాడుతున్న అదుపులో తీసుకున్న సంఘటన ఇది. ఖానాపురం హవేలీ పోలీసుల కథనం ప్రకారం ఆదివారం ఖమ్మం పొదిలి లక్ష్మీ శ్రీ నగర్ నాగార్జునసాగర్ కాలువ కట్ట పక్కన ఖాళీ స్థలంలో పేకాడుతున్నవారు పట్టుబడ్డారు, నమ్మదగిన సమాచారం మేరకు వారి వద్ద నుండి రూ 17,ళీ90 స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

# భారత విప్లవోద్యమ శిఖరం రాయల సుభాష్‌చంద్రబోస్

**-సిపిఐ(ఎంఎల్)**

*నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త*

నర్సంపేట డివిజన్ కేంద్రంలో పార్టీ ఆఫీసులో సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ నర్సంపేట డివిజన్ కమిటి ఆధ్వర్యంలో భారత విప్లవోద్యమ అగ్రనాయకులు, ప్రతిఘటనోద్యమ రథసారథి రాయల సుభాష్‌చంద్రబోస్(రవన్న) 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ రాయల సుభాష్‌చంద్రబోస్ (రవన్న) రెండు తెలుగు రాష్ట్రాల విప్లవోద్యమ నాయకుడు అని ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్‌లో సిపిఐ(ఎంఎల్) న్యూడెమాక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్ధాలకు పైగా ప్రజాఉద్యమంలో అలుపెరుగని కృషి చేశాడన్నారు. మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, ఐఎఫ్టీయు డివిజన్ నాయకులు కుమార్, ప్రదీప్, అఖిల, భారత రైతుకుల సంఘం(ఏఐకేఎంఎస్) డివిజన్ నాయకులు కుమార్, ప్రదీప్, అఖిల భారత రైతు కుల సంఘం(ఏఐఎఫ్ఎంఎస్) డివిజన్ నాయకులు రాజు, సిపిఐ(ఎంఎల) న్యూడెమాక్రసీ నాయకులు వీరస్వామి, అశోక్, సాంబన్న, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఉమెన్ ఐకాన్ అవార్డ్స్ 2025

**మన శరీరం వేరు, లోపల ఉన్న ఆత్మ వేరు యు కెన్ డు ఎనీ థింగ్ ఇన్ ఫోకస్**

**భద్రకాళి ఆలయ ఈవో శేషు భారతి**

*ప్రభాతవార్త బాలసముద్రం :*

అంగరంగం వైభవంగా ఉమెన్ ఐకాన్ అవార్డ్స్ 2025 ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విస్డం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. సందర్భాన్ని పురస్కరించుకొనియు కెన్ డు ఎనీ థింగ్ ఇన్ ఫోకస్ అనిభద్రకాళి ఆలయ ఈవో శేషు భారతి అన్నారు. హనుమకొండ బాల సముద్రం లోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో విస్డం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉమెన్ ఐకాన్ అవార్డ్స్ 2025 కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా భద్రకాళి ఈవో శేషు భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమెన్ ఐకాన్ అవా ర్డ్స్ 2025 అంగరంగం వైభవంగా నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా వివిధ రంగాలలో ప్రతిభను కనబరచిన 51 మంది మహిళలకు ఉమెన్ ఐకాన్ అవార్డు ప్రధానం చేశారు. విస్డం చారిటబుల్ ట్రస్ట్ సంస్థ గత ఐదు సంవత్సరాల నుండి ప్రతిరోజు యాచకులకు నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంపేట ఉమెన్స్ ప్రిసన్ (సబ్ జైల్ ) సూపర్డెంట్ లక్షీ శ్రీ శృతి మాట్లాడుతూ చిన్నతనం లోనే ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని కష్టపడి చదువుకొని ఈ స్థాయికి చేరుకున్నానని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని పట్టుదలతో అనంతరం భద్రకాళి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్, ఈవో శేషు భారతి మాట్లాడుతూ...మన శరీరం వేరు



లోపల ఉన్న ఆత్మ వేరు నేను స్పిరిచువల్ మాస్టర్ గా మీకు తెలియజేస్తున్నది ఏమిటంటే పైన ఉండే శరీరం వేరు లోపల ఉండే ఆత్మ వేరు ఎప్పుడైతే ఈ ఆత్మకి, శరీరానికి సంయోగం అంటే కనెక్టివిటీ వస్తుందో మీరు ఆ అమ్మవారిని గమనిస్తారని చెప్పారు. అందుకే మాక్సిమం అమ్మని చూడండి ప్రేమగా వెళ్లి ఐదు నిమిషాలు కళ్ళు మూసుకుని మీరు అమ్మే పవర్ ఇంకెవరూ లేరు, ఆ భావనతో మీకు ఏం కావాలో చెప్పుకోండి కచ్చితంగా అవుతాయని తెలిపారు. ఇది మర్చి పోవద్దు అని చెప్తూ, ఎవరెవరికి ఏమేమి కావాలో ఆ గోల్స్ రాసుకోండి నోట్స్ లో రాసుకొని క్రియేట్ యువర్ డే ఎవ్రీడే క్రియేట్ చేయండి, మీరు కోరుకున్నది సాధిస్తారు అన్నారు. స్త్రీ అద్భుతమైన అద్భుతాలు చేస్తుంది, ఆది పరాశక్తి ఆత్మ శక్తితో ఆదిపరాశక్తిగా మారి మీ సమస్యలన్నీ ఇట్లా క్లియర్ అయి పోతాయి, అమ్మాయిల్ని ఆత్మ శక్తితో పెంచాలి అని హితువు పలి కారు. చదువు కోరుకుంటే వస్తుంది, మీరు కోరడమే ప్రేమగా మీలో ఉన్న అమ్మని ప్రేమగా పిలవండి ప్రేమగా చెప్పండి గుడికి వెళ్ళినా ఇక్కడికి వచ్చినా, మీ ఇంట్లోకి వచ్చిందా యు కెన్ డు ఎనీ థింగ్ ఇస్ ఫోకస్ ఆల్ ద బెస్ట్, అద్భుతమైన శక్తి ఆత్మ జ్ఞానంలో ఉంది, ఆ జ్ఞానాన్ని గనక మనం పట్టుకుంటే ఏదైనా సాదిస్తాము అని చెప్పారు. అలాగే విస్డం చారిటబుల్ ట్రస్ట్ దత్తత తీసుకొన్న ఫిసికల్ చాలెంజ్ క్రికెటర్ రాకేష్ గౌడ్ మాట్లాడుతూ... వృత్తి గీత కార్మికుడు అయినప్పటికీ నన్ను చేరదీసి ఈ ట్రస్టు ఆధ్వర్యంలో నాకు వీల్ చైర్ అందించి ఇప్పటివరకు ఎనిమిది సార్లు వీల్ చైర్ చాలెంజ్ క్రికెట్ క్రీడలలో పాల్గొనేందుకు తీర్చి దిద్దారు అని తెలిపారు. తర్వాత ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులు అందరూ వారి వారి అనుభవాలను సందేశాలను సంక్షి ప్తంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఉమెన్స్ ప్రిసన్ సూపర్డెంట్ లక్షీ శ్రీ శృతి భద్రకాళి ఆలయ ఈవో శేషు భారతి, రిటైర్డ్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కూరాకుల భారతి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ ఉమె న్స్ స్పెషల్ ప్రిసన్ నర్సంపేట్ కొండపల్లి ఉమాదేవి, జర్నలిస్ట్ సుమన్ టీవీ వరంగల్ బచ్చు స్వాతి, అగ్రికల్చర్ ఆఫీసర్ కొత్త శ్రీ ప్రియ, మోటివేషనల్ స్పీకర్ వీణదారి కేవంగల్, టీవీ అశోక్ కుమార్ సభాధ్యక్షులు, ప్రముఖ రచయిత్రి కవయిత్రి డాక్టర్ వనపర్తి పద్మావతి, సామాజికవేత్త బూర రామచందర్ సీనియర్ జర్నలిస్ట్ గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు యాంసాని శ్రీనివాస్, యామ్స్ పెన్ ఇంగ్లీష్ డైలీ అసోసియేట్ ఎడిటర్ కొత్తపల్లి రమేష్, విస్డం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అనుమాండ్ల నాగరాజు, వైస్ చైర్మన్ పగిడిపాటి రాజు ట్రెజరర్ డాక్టర్ మునిగాల యాకోబు, డైరెక్టర్లు డాక్టర్ జనక్ ప్రసాద్, డాక్టర్ రోహన్, సందీప్ కృష్ణ, యాంకర్ గజ్జి దయాకర్

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ఫ్యాడ్ల పంపిణి

*చెన్నారావుపేట, మార్చి 9, ప్రభాతవార్త*



చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల 10వ తరగతి చదువుతున్న 46 మంది విద్యార్థులకు లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాసుల రవికుమార్ పరీక్ష ఫ్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు రానున్న పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని, తాము ఎంచుకున్న రంగాల్లో విజయం సాధించాలని అన్నారు. ఆదర్శ పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ తన సంపాదనలో కొంత భాగము గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాసేవకై కేటాయిస్తూ రవికుమార్ ఎందరికో స్ఫూర్తిగా నిలిచాడని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు రంజిత్‌కుమార్, సందీప్, రాజు, లీడ్ ఫౌండేషన్ చెన్నారావుపేట మండల ఇంచార్జి ఎన్‌హెచ్ఆర్‌సి జిల్లా అధికారి ప్రతినిధి, నర్మెట్ట యాదగిరి, రజిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ అసెంబ్లి టైగర్ మద్దికాయల ఓంకార్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

*సంగెం, మార్చి 9, ప్రభాతవార్త*



మాజీ ఎమ్మెల్యే, నాటి అసెంబ్లి టౌగర్ అమరుడైన కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. ఎంసిపిఐయు పార్టీ వరంగల్ జిల్లా డివిజన్ సమావేశం సంగెం మండలం వంజరపల్లి గ్రామంలో ఎంసిపిఐ(యు) పార్టీ సీనియర్ నాయకులు బండి బుచ్చయ్య అధ్యక్షతన జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోదుడు ఎంసిపిఐయు వ్యవస్థాపక నేత మాజీ ఎమ్మెల్యే మద్దికాయల ఓంకార్ వంద వసంతాలు ఈ సంవత్సరం మే 12న నిండుతున్న సందర్భంగా మే 12 నుండి గీసుగొండ మండలం మచ్చాపూర్ వద్ద గల ఓంకార్ స్థూపం వద్ద శత జయంతి ఉత్సవాలు ప్రారంభమై సంవత్సరాంతం కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఓంకార్ ప్రజలకోసం చేసిన పోరాట గట్టాలను ప్రజలకు వివరిస్తారని మే 12న రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జరిగే ఓంకార్ శతజయంతి ఉత్సవాలను ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, గోనె కుమారస్వామి, ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, వరంగల్ జిల్లా ఎంసిపిఐ(యు) పార్టీ డివిజన్ నాయకులు ఎండి. ఇస్మాయిల్, బత్తిని కుమారస్వామి, గూడ సురేష్, సోమిడి రవికుమార్, దండు ఆదినారాయణ, కనుకయ్య ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్..

**పోలీస్ కమిషనర్ కు భారీ వీడ్కోలు..**

*హన్మకొండ బ్యూరో.మార్చి 9.ప్రభాత వార్త*

వరంగల్ పోలీస్ ఎవర్ విక్టోరియస్‌ని, ఇక్కడ పనిచేయడం సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ పై వెళ్ళుతున్న అంబర్ కిషోర్ ఝాతో పాటు, సిఐడి ఎస్పీగా బదిలీ అయిన ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్‌ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఆదివారం ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, బదిలీపై వెళ్ళుతున్న అంబర్ కిషోర్ ఝాతో పాటు డిసిపి రవీందర్‌లను పుష్పాగుచ్చాలు అందజేసి జ్ఞాపికలను



అందజేసారు. ఈ సందర్బం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ వరంగల్ జిల్లాతో ఆరు సంవత్సరాల అనుబంధం వుందని, ఓఎస్డీగాను, ఎస్పీగా ఇక్కడే పనిచేయడంతో పోలీస్ కమిషనర్‌గా కుడా వరంగల్‌లో పనిచేయడం చాలా సంతోషాన్ని కలిగించిందని. డిసిపి రవీందర్ మాట్లాడుతూ ఈస్ట్‌జోన్ డిసిపిగా పనిచేయడం సంతృప్తి కలిగించిందని, ఇక్కడి అధికారులు, సిబ్బంది సమన్వయంతో చెయడం ఇక్కడి పోలీసుల ప్రత్యేకతని డిసిపి తెలిపారు. పూల వాహనంలో అంబర్ కిషోర్ ఝాకు ఘనంగా వీడ్కోలుబదిలీపై వెళ్ళుతున్న పోలీస్ కమిషనర్ కమిషనర్ అంబర్ కిషోర్‌ను సుందరంగా పూలతో అలంకరించిన పోలీస్ వాహనాన్ని డిసిపి స్థాయి నుండి కానిస్టేబుల్ వరకు త్రాడుతో వాహనాన్ని లాగుతూ గౌరవంగా వీడ్కోలు పలికారు. డిసిపిలు షేక్ సలీమా, రాజ మహేంద్రనాయక్, అంకిత్‌కుమర్, ఏఎస్పీ ౘచెతన్య, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు, ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## క్రీడలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే

### కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీ

*చిట్యాల, మార్చి 9 (ప్రభాత వార్త :*



నియోజకవర్గంలోని అన్ని మండలాల లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్పాన్సర్ గా ముందుకొచ్చి క్రీడలను ప్రోత్సహిస్తున్నారని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీకృష్ణ అన్నారు. మండలంలోని జూకల్ ఫంక్షన్ హాల్ లో సి సి పి ఎల్ 3 అధ్యక్షుడు ఇరుకులపాటి వినయ్ కుమార్ అధ్యక్షతన క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 3 క్రీడాకారుల వేలంపాటను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ హాజరై మాట్లాడారు. క్రీడా నైపుణ్యాన్ని వె లికి తీసేందుకు గత మూడేళ్లుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రీడాకారులకు, యువత కు అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి, జాతీయ స్థాయికి ఎదగాలని అన్నారు. మండలంలో నిర్వహిస్తున్న సి సి పి ఎల్ క్రీడలకు తనవంతుగా సహకరించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. గుంటూరు పల్లి మాజీ సర్పంచ్ పువ్వా టి రాణి వెంకటేశ్వర్లు, చిట్యాల మాజీ సర్పంచ్ చిలుకల రాజ కొమురయ్య, సీసీపీఎల్ గౌరవాధ్యక్షుడు ఆకుల హరీష్, మాజీ అధ్యక్షుడు చింతల మహేందర్, ప్రధాన కార్యదర్శిలు, ఉపాధ్యక్షులు, మాటూరి లవన్ బాబు, గడ్డం సాయి, నితిన్, బైరం శివ, కోశాధికారి వేల్పుల రాజ్ కుమార్, నేపాలి రాజేష్, చిలుముల శ్రీనివాస్, సభ్యులు, అజయ్, 220 టీం సభ్యులు పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*చిట్యాల, మార్చి 9 ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని హైస్కూల్ లో 199899 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఆద్యాంతం ఆకట్టుకుంది. 26 క్రితం పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థుల కలయిక అపూర్వంగా జరిగింది. తొలుత పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పి మృతి చెందిన ఉపాధ్యాయులకు నివాళులు అర్పించి , మోనం పాటించారు. అనంతరం గురువులు రాజయ్య రామ్మోహన్ భిక్షపతి ఐలయ్య సోమేశ్వర్ మురళీధర్ తదితర గురువులకు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదువుకొని, వివిధ హోదాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు వారి అనుభవాలను, జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాలలో తాము అనుభవించిన మధురానుభూతులను తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకు న్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తాటిబెల్లి శ్రీనివాస్ రాంబాబు విజేందర్ శ్రీనివాస్ నరేందర్ దశరథం రాజు సతీష్ కుమార్ శ్రీధర్ మహేందర్ యుగంధర్ సుమలత స్రవంతి శ్రీవిద్య ధనలక్ష్మి మ మమత తిరుమల తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో దూసుకెళ్తున్న వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్

### ఆర్యవైశ్యులు మాత్రమే సభ్యులుగా ఉంటూ అన్ని కులాల వారికి సేవలందిస్తున్న ఏకైక సేవా సంస్థ

### వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్

### భూపాలపల్లిలో వాసవి క్లబ్, కామాక్షి వనిత క్లబ్ ల ప్రారంభోత్సవం, ప్రమాణ స్వీకారం..

### ముఖ్య అతిథిగా హాజరైన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కలికోట శ్రీనివాస్

*భూపాలపల్లి, మార్చి 9, ప్రభాతవార్త*

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సేవా సంస్థలో ఆర్యవైశ్యులు మాత్రమే సభ్యులుగా ఉంటూ, వివిధ రకాల కులాల వారికి, మతాల వారికి సేవలందిస్తూ సమాజ సేవలో దూసుకెళ్తుందని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కలికోట శ్రీనివాస్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వాసవి క్లబ్ భూపాలపల్లి, కామాక్షి వనిత క్లబ్ ల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం నూతనంగా



ఏర్పాటైన కామాక్షి వనిత క్లబ్ బ్యానర్ ను జిల్లా అధికారుల తో కలిసి ప్రారంభించారు. రెండు క్లబ్బుల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, క్లబ్ సభ్యులతో జిల్లా గవర్నర్ ఇళ్ళందుల కిషోర్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. వాసవి క్లబ్ భూపాలపల్లి అధ్యక్షులుగా పాలవరపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా యాంశాని శ్రీనివాస్, కోశాధికారిగా నరేంద్రుల దామోదర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరిని జిల్లా గవర్నర్ ఇళ్లందుల కిషోర్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే నూతనంగా ఏర్పాటైన కామాక్షి వనిత క్లబ్ భూపాలపల్లి అధ్యక్షురాలిగా కొత్తూరి మాలతి, ప్రధాన కార్యదర్శిగా యాంసాని రేణుక, కోశాధికారి గా రేపాల మాధురి లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా వారితో జిల్లా గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా గవర్నర్ ఇళ్ళంధుల కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన క్లబ్బుల కార్యవర్గం విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతూ, సమాజ సేవలో ముందుంటూ, జిల్లాలో ముందంజలో ఉండాలని సూచించారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సూచించిన అన్ని కార్యక్రమాలు పూర్తి చేస్తూ, పథకాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరాడు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పవిత్రం శ్రీనివాస్ మాట్లాడుతూ..పేదలకు సేవ చేయుటలో వాసవి క్లబ్ లు ముందుంటాయని, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, నోట్ బుక్కులు, స్టడి మెటీరియల్ పంపిణీ, బీదలకు కుట్టు మిషన్ లు, ఆర్థికంగా వెనుక బడిన కుటుంబాలను గుర్తించి ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు సిరూప అనిల్, అయితు రమేష్ లు మాట్లాడుతూ..వాసవి క్లబ్ లు చేసే సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య మహా సభ నుండి కూడా మా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు సిరుప అనిల్, అయిత రమేష్, భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు నరేంద్రుల ధనలక్ష్మి త్ర, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పవిత్రం శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కలికోట శ్రీనివాస్, జిల్లా గవర్నర్ ఇళ్ళంధుల కిషోర్ కుమార్, జిల్లా సెక్రటరీ లు జైన అర్చన, కుంకుమట్టి వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి బొనగిరి వేణు గోపాల్, వైస్ గవర్నర్ లు పుల్లూరి బాల్ మోహన్, ఏళ్లంకి ప్రతీప్, జిల్లా జాయింట్ సెక్రటరీ తిరుపతి, జిల్లా చైర్మన్ శ్రీ రాం రమేష్, గంప సురేందర్, నూక కృష్ణ, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షుడు పురుషోత్తం, నూతనంగా ఎన్నికైన క్లబ్బుల అధికారులు, క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ ఎన్నిక

### ఆలయ కమిటీ చైర్మన్ గా మారగోని రాజబాపు గౌడ్

*కాటారం, మార్చి 9, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ ని ఆదివారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా మారగోని రాజబాపు గౌడ్, వైస్ చైర్మన్ గా మార్క రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కారెంగల వెంకటరాజ్యం గౌడ్, కోశాధికారిగా బుర్రి సుధాకర్ గౌడ్, సలహాదారునిగా మారగోని గణపతి గౌడ్, సభ్యులుగా మాదాసు అంజయ్య గౌడ్, చీటూరి మహేష్ గౌడ్, బొడిగె వెంకన్న గౌడ్, మారగొని సంతోష్ గౌడ్ తదితరులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ఆలయ కమిటీ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క గౌడ కులస్థులకు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## న్యాయ సదస్సుకు హజరైన గిన్నారపు మురళితారక రామారావు

*గార్ల, మార్చి9 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో హన్మకొండలోని కాళోజి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన న్యాయసదస్సు కార్యక్రమానికి గార్ల మండలానికి చెందిన తెలంగాణ జనసమితి రాష్ట్రనాయకులు గిన్నారపు మురళి తారకరామారావు హజరైనట్లు ఆయన ఒక ప్రకటనలో పెర్కొన్నారు. న్యాయసదస్సులో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ సుజోయ్‌పాల్, జస్టీస్ కె.లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించినట్లు ఆయన పెర్కొన్నారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

*కాటారం, మార్చి 9, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడవ మహాసభ కరపత్రంలను ఆదివారం కాటారం మండలకేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతి, కుడుమేత సరస్వతి మాట్లాడుతూ..ఎన్నో పోరాటాల ఫలితంగా కోటి ఆశలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత ప్రజల ఆశలు అడి ఆశలైన వేమలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరి పోసిన తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ సమాజం ఏడు దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం చేసిందని, ఇప్పటికి చేస్తూనే ఉంది ఆవిర్భావ నుండి తెలంగాణ ప్రజా ఫ్రంట్ దోపిడి పీడన లేని ప్రజాస్వామిక తెలంగాణపై మహనీయుల ఆశయ సాధనకై ప్రజల పక్షాన పోరాడుతుంది ఎన్నో పోరాటాల తో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశలు ఆకాంక్షలు లేవి నెరవేరలేదు రాష్ట్రంలో ఎన్నో జెండాలు మారిన ఎవరు అధికారంలోకి వచ్చిన తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని బడ బూర్జువా దదారులకు తాకట్టు పెట్టి తమ గడుపుతున్నారన్నారు. ఈ దశలో అడుగులు వేద్దాం.. అందరం సమాన అవకాశాలతో జీవించే సమాజం కోసం పోరాడుదాం... నూతన సమాజాన్ని నిర్మించుకుందాం అన్నారు.ఈ సందర్భంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడో మహాసభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కార్మికులు, కర్షకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరుతున్నట్లు విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ మహిళ ప్రజా సంఘాల నాయకురాలు బూడిద లావణ్య. లెంకలపల్లి లక్షి త్ర. గన్నారపు మల్లిక. బల్ల సునీత. చింతల రజిత. ఎద్దు పుష్ప. జంబూజి పద్మ పాల్గొన్నారు.



# యాసంగిబోర్‌మంటుంది

## అడుగంటి పోతున్న భూగర్భ జలాలు

## ఎండిపోతున్న వరిపంట పొలాలు

## బావురమంటున అన్నదాతలు

ఆత్మకూరు(ఎం) మార్చి 9 ప్రభాతవార్త:

బీడు వారిన పొలాలు...ఎండిన చెరువులు..తెగిన చెరువు కట్టలు..మరమతులకు నోచుకోని చెరువులు.. చుక్కనీరు పోయని బోర్లు ఇదంతా పదేండ్ల కిందట సమైక్య పాలనలోనీ దుస్థితి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లపాటు ప్రభుత్వం తీసుకున్న చర్యలతో మండు వేసవిలోనూ నిండుకుండలా చెరువులు మారాయి. పాతాళ గంగ బోర్ల నుంచి నీరు ఉబికి వచ్చింది. పచ్చని పంటలతో కళకళలాడుతూ దర్శనమిచ్చాయి. కానీ ప్రస్తుతం మళ్లీ పాత రోజులు వచ్చాయి. పాతాళానికి పడిపోతున్న పానీయాలతో ఎక్కడ చూసిన నీరులేక నోరుతెరిచి ఎండిపోయిన పంటలే దర్శనమిస్తున్నాయి. సాగునీరు లేని ఆత్మకూర్ (ఎం) మండలానికి కేవలం బునాది గాని కాలువపైనే ఆధారపడి జీవన పోరాటం సాగిస్తున్నారు. నేతలు మారుతున్న ఆత్మకూరు(ఎం) మండల ప్రజల తలరాతలు మాత్రం మారడం లేదు. 17 ఏళ్ల గడిచిపోతున్న బునాది గాని కాలువ రూపురేఖలు మారడం లేదు. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి హయాంలో బునాది గాని కాలువ నిర్మాణానికి అంకురార్పణలు చేశారు. దీంతో పూర్తి స్థాయిలో కాల్వ నిర్మాణానికి ఇటు పాలకులు గాని, అటు అధికార యంత్రాంగం గాని చొరవ తీసుకోకపోవడంతో తీసిన కాలువలు బొందలుగా మారుతున్నాయి తప్ప ఈ ప్రాంత ప్రజలకు, రైతులకు ప్రయోజనాత్మకంగా మారడం లేదు. దీని ఫలితంగా నిండు పొట్ట దశలో సాగునీరు లేక పంట పొలాలు బీటలు భారీ ఎండిపోవడంతో వరికోతలకు ముందే మూగజీవులకు మేతగా మారుతున్న దృశ్యాలు ఆత్మకూరు(ఎం) మండలంలోని తిమామ్మపురం, రాయిపెల్లి, సిద్దాపురం, కూరెళ్ల, తుక్కాపురం, రహీంఖాన్ పేట, మోదుబావి గూడెం, రాఘవపురం, కొరటికల్, మొరిపిరాల, కప్రాయపల్లి గ్రామాలలో సాగునీరు లేక వందల ఎకరాల్లో పంటలు ఎండుతున్నాయి. ప్రభుత్వం ప్రత్యేక సాగనటి వనరులు కల్పించి మరమ్మతులు చేస్తున్నాము అని చెప్తున్నప్పటికీ కూరెళ్ల నుండి ప్రవహించే బునాదిగాని కాలువ నిధులు లేక అభ్యాంతరంగా ఆగిపోవడంతో వర్షం కాలం నీటిని విడుదల చేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప చేసిందేమీ లేదు. నిండు మండుటెండల్లో మాత్రం పంట పొలాలకు నీరు విడుదల చేయకపోవడంతో పొలాలు బీటలు వారి ఎండిపోతున్నాయి. పంటలకు సాగునీరు అందించవలసిన బోరు, బావులు నీరు లేక పాతాళానికి ఎండిపోయి బొందలుగా మారుతన్నాయి. నీటిమట్టం తగ్గి బోరు, బావులు ఎండిపోయి రోజురోజుకు భూగర్భ జలాలు ఇంకి బోర్లు పోయకపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో పలువురు రైతులు లక్షలకు లక్షలు పెట్టి బోర్లు వేయిస్తున్న చుక్క నీరు లేక ఫలితం దక్కడం లేదు. సాగునీరందక పంట భూములు చేతికందే పరిస్థితి లేకుండా పోయిందని, మరికొన్ని చోట్ల రైతులు వాటర్ ట్యాంకర్లతో పొలాలకు నీళ్ల పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఒక్కో ట్యాంకర్‌కు రూ.వెయ్యి వరకు ఖర్చు చేస్తున్నారు. ఇలా ఎన్ని ట్యాంకర్లు పోస్తే అన్ని వేలు అవుతున్నాయి. రైతు అవస్థలపై ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని, చెరువులు నింపితే ఇంత దుర్భర పరిస్థితి ఉండదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సర్కారు పట్టించుకోని మిగిలిన కొద్దిపాటి పంటలైనా కాపాడాలని వేడు వరిపంట పొలాలు: ఒకవైపు చెరువులు ఎండిపోతుండగా మరోవైపు భూగర్భ జలాలు సైతం ఇంకిపోతున్నాయి. మండల కేంద్రంలోని 27 గ్రామ పంచాయతీలలో భూగర్భ జలాలు మరింత ఎండిపోయాయి. మార్చి నెలలోనే పరిస్థితి ఇలా ఉంటే రానున్న రోజుల్లో మరింత క్షీ ణించే అవకాశం ఉన్నది. ఇప్పటికే చాలా గ్రామాల్లో బోర్లు ఆగుతూ పోస్తున్నాయి. రైతులు యాసంగిలో అధిక శాతం వరి సాగు చేశారు. భూగర్భ జలమట్టం రోజు రోజుకు తగ్గిపోవడంతో బోరు, బావుల నుంచి నీరు రాక కండ్ల ముందే పంటలు ఎండిపోతున్నాయని రైతులకు కన్నీళ్లు మాత్రమే మిగిలయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.







పంటలు ఎండుతున్నాయి: తుక్కాపురం గ్రామానికి చెందిన ఎరుకల నవీన్ రైతు రెండు ఎకరాలు తనది రెండు ఎకరాలు కౌలుకు మొత్తం నాలుగు ఎకరాల వరి పొలాన్ని సాగుచేస్తూన్నాను. ఇప్పటికే సాగుకు ఎకరాకు రూ. లక్ష ఖర్చు చేసి వరి పొలాన్ని సాగు చేశాను. ఒక బావి రెండు బోర్లు ఉండగా ప్రస్తుతం ఒక బోరు మాత్రమే నీరు ఆగుతూ పోస్తున్నది. రోజుకు ఒక ఎకరంకు కూడా నీరు అందడం లేదు. ఇప్పటికే రెండు ఎకరాల వరిసాగు ఎండిపోయినది. పంట పశువుల మేతకు తప్ప దేనికీ పనికి రాన్నట్టున్నదని వాపోయాడు. మరో నెల రోజులు గడిస్తే పంట చేతికి అందేలా లేదు. కౌలు డబ్బులతో పాటు పెట్టుబడి డబ్బులు కూడా వస్తాయన్న నమ్మకం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. తుక్కాపురం రైతు ఎరుకల నవీన్ అప్పులు మిగిలేలా ఉన్నాయి: ఆత్మకూరు(ఎం) గ్రామానికి చెందిన నరాల బుచ్చిరెడ్డి నాకు 7 ఎకరాల భూమి ఉన్నది. ఒక బావి, ఐదు బోర్లు ఉండగా, మూడింటిలో మొత్తం నీరు రావడం లేదు. మిగిలిన రెండు బోర్లు కూడా ఆపుతూ పోస్తుండడంతో వరి పంటకు నీరు సరిపోక పోవడంతో చేతికొచ్చిన పంట 4 ఎకరాలు ఎండి పోయింది. ఎండిన పొలాలను పశువులకు మేతగా వదులుతున్నమన్నారు. ఎకరాకు రూ.40 వేలు రూపాయల పెట్టుబడి పెట్టిన, చేతికి అప్పులే మిగిలేటట్లు కనిపిస్తున్నదన్ని రైతు తన ఆవేదనను వ్యక్తం చేశారు. ఏది ఏమైనా పాలకులు తక్షణమే స్పందించి రైతుల గోడు పట్టించుకోవాలని వేడుకుంటున్నారు.

# వాగ్ధానాలను అమలు వేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

## - జిల్లా కమిటి సభ్యులు అయూబ్

మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త



అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అయూబ్ డిమాండ్ చేశారు. అదివారం పట్టణంలోని సీతారాంపురంలో ఇంటింటికి తిరిగి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు వర్తింప చేసి, హామీలు అమలు చేసి పేదలను అదుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పలు హామీలు ఇచ్చిఇప్పటి వరకు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. హామీల అమలు కోసం సిపిఎం అధ్వర్యంలో పెద్ద ఎత్తున అందోళన చేస్తామన్నారు. ఈనెల 24 నుండి 26 వరకు మిర్యాలగూడలో రిలేనిరాహాదీక్షలు చేస్తామన్నారు. పేదలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుంటోజు వీరాచారి, లక్ష్మినారాయణ, గుంటోజు విష్ణు, గోవర్ధనా, భాస్కర్, నాగేశ్వరి, లింగమ్మ, రేణుక, అచ్చయ్య, పాషా, రషీద్, షఫీ, బాబా, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

హుజూర్ నగర్ టౌన్, మార్చి 9, ప్రభాతవార్త



:తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ అన్నారు. ఆదివారం హుజుర్ నగర్ టౌన్ హాల్లో జరి గిన ప్రైవేట్ టీచర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ టీచర్లకు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథ కాలు వర్తింపజే యాలన్నారు. నియోజక వర్గం లో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ గతంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రాలు ఈ విష యం లో ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రైవేట్ టీచర్ల సమస్యలను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమ స్యల పరిష్కారానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ సభ్యులకు ఐడి కార్డులు అందించి అసోసియేషన్ సభ్యులను సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టే నాగమణి యాదవ్, జిల్లా అధ్యక్షులు మన్నెం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్, ప్రైవేట్ టీచర్లు శ్రీనివాసచారి, ప్రధాన కృష్ణకుమారి, విజయ్ కుమార్, కవిత, నాగేంద్రబాబు, సునీత, వీరబాబు, కోటేశ్వరి, సరిత, కరుణ, పద్మావతి, నవీన్, వెంకటేశ్వర్లు, రాధిక, కోటేశ్వరి, షబానా, కృష్ణ, భవాని, ప్రశాంతి, హేమలత, శిరీష, నాగ వీర, దివ్య, రుక్స నా, ఉమా మహే శ్వరి, రమణ, శృతి, నాగలక్ష్మి ్మ, నవీన్ కుమార్. సోనియా, పుష్ప, వరలక్ష్మి ్మ, రాహుల్, వినోద, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

హుజూర్నగర్ రూరల్ మార్చి 9, ప్రభాతవార్త

హుజూర్నగర్ మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతర పోరాటాలు చేస్తామని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు ఆదివారం హుజూర్ నగర్ మండలం గోపాలపురం గ్రామంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలం అయ్యారని విమర్శించారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇండ్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు రేషన్ కార్డులు తదితర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కొరకు ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకురావడానికి నేటి నుండి నుండి 25 వరకు ప్రతి గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించి వ్యక్తిగతంగా దరఖాస్తులు అధికారులకు అందజేయాలని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు కూడా రైతు భరోసా రైతులకు చెల్లించనందున రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గ్రామాలలో నీళ్ల సక్రమంగా రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామాలలో ప్రభుత్వ అధికారులు వీధిలైట్లు రావటం లేదు అని అధికారులను అడిగితే గ్రామపంచాయతీలో నిధులు లేవని చెబుతున్నారని ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని గ్రామాలలో ఉన్నసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు సీతారాంపురం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తిచేసి అర్హులైన పేదలకు పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు హుజూర్నగర్ మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పోరుబాట నిర్వహించి గ్రామ గ్రామాన సర్వేలు చేసి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా 26వ తేదీన జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి ప్రజలు తమ వ్యక్తిగతంగా దరఖాస్తులను అందజేస్తాం అని పేర్కొన్నారు ఈ సమావేశానికి సిద్దిల. వెంకటయ్య అధ్యక్షత వహించగా సిపిఎం నాయకులు శ్రీకూరి తిరపయ్య మండల కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి .వెంకటరెడ్డి చందాల .బిక్షం షేక్ .సైదా నెట్టే. వెంకటేశ్వర్లు మాదూరి. నరసింహ చారి వెల్లం శెట్టి వీరస్వామి ఆవుల .సైదులు వీరమల్ల చిన్న సాయిలుపాల్గొన్నారు



# మహిళా హక్కుల సాధన కోసమే ప్రపంచ మహిళా దినోత్సవం

**మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట.**
**మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.**
**వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన మహిళ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం.**
**అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులకు ప్రశంసపత్రాలు అందుచేత.**
**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు రకాల పథకాలు ప్రవేశ పెడుతుందని, ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ప్రారంభోత్సవం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఈ నెల 5, 6 తేదీలలో జిల్లాలోని మహిళా ఉద్యోగులకు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో 16 రకాల క్రీడా పోటీలను నిర్వహించగా విజేతలకు మంత్రి సీతక్క బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో మహిళ లేనిదే లోకం లేదని, మహిళలతోనే ప్రపంచం ఉందని ఆమె అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వడానికి సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చోరోవ చూస్తున్నారని, మహిళల హక్కుల సాధన కోసం నిర్ణయాలు తీసుకుంటున్నారని వివరించారు. కష్టాలలో ఉన్న మహిళ కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి పలు నిర్ణయాలు తీసుకున్నారని, మహిళలను అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేస్తున్నానని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణంతో పాటు,





500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఇందిరమ్మ మహిళ క్యాంటీన్ ఏర్పాటు చేయడంతో పాటు పెట్రోల్ పంపు, రైస్ మిల్లులు, సోలార్ పవర్ తయారీ, ఆర్టీసీ బస్సులతో పాటు పలు రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఆర్థిక సాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో పురుషులతో సమానంగా మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఇప్పటికే 37!! మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, మగ బిడ్డతో సమానంగా ఆడబిడ్డకు హక్కులు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళా సంఘాలకు ఎక్కడలేని విధంగా 21 వేల 635 కోట్ల రూపాయలతో మహిళా సంఘాల గ్రూపులకు నిధులు కేటాయించి పలు పథకాలలో భాగస్వామ్యం చేశామని, డ్రాక్రా గ్రూప్ మహిళలు ప్రతి నెల 5 లక్షల రూపాయల ఆదాయం పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల పాత్ర చాలా ముఖ్యమైనదని, మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళలు విద్య, ఉపాధి రంగాల్లోముందు ఉన్నారని, సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల సమాన హక్కులను కల్పించడం జరిగింది అన్నారు. సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని, విద్య, ఉపాధి వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా మాట్లాడుతూ జిల్లా మంత్రి తో పాటు మేమందరం మహిళలు శక్తివంతంగా ఆత్మస్థైర్యము తో ముందుకు వెళ్తున్నమని, అన్ని రంగాల్లో మహిళలు పురుషులతో పాటు సమాన పనిచేసి జిల్లా ను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లడానికి తమ వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, డిడబ్ల్యూఓ శిరీష, జిల్లా లోని వివిధ శాఖల మహిళ ఉద్యోగులు, టి జి ఓ, టి ఎన్ జి ఓ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ న్యాయ కళాశాల ఏర్పాటు చేయకపోతే ఉద్యమిస్తాం

**గోండ్వానా సంక్షేమ పరిషత్ హక్కుల కోసం పోరాడితే కేసులు పెడతారా..**
**ప్రభుత్వం పై మండిపడ్డ పూనెం సాయి..**
**ఏజెన్సీ న్యాయ కళాశాల న్యాయమైన డిమాండ్...**
**గిరిజన ప్రజా ప్రతినిధుల పైన మండిపడ్డ ఆదివాసీ సంఘాలు..**
**మొక్కజొన్న ఆర్గనైజర్ల పైన క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్..**

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:** న్యాయ కళాశాల ఆదిమ తెగల న్యాయమైన డిమాండ్ అని ఆదివాసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు. గోండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఏజెన్సీ న్యాయ కళాశాల సాధన సదస్సు వెంకటాపురం మండలం లోని కాఫెడ్ గ్రౌండ్ లో జరిగింది. జి ఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి గిరిజన ప్రజా ప్రతినిధుల పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిమ తెగలను విస్మరిస్తున్నాయని ముఖ్య అతిధులుగా పాల్గొన్న పాయం సత్యనారాయణ, కొర్స నర్సింహా మూర్తి, ఉయిక శంకర్, మైపతి అరుణ్ కుమార్ మండిపడ్డారు. జి ఎస్పీ ముందుకు తెచ్చిన న్యాయమైన డిమాండ్ న్యాయ కళాశాల అన్నారు. ఆదివాసీలను న్యాయ వ్యవస్థలు విస్మ రిస్తున్నా యని పేర్కొన్నారు. దేశంలో అత్యంత అన్యా యానికి గురయ్యేది ఆదిమ తేగలని తెలిపారు. న్యాయ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా ఆదివాసీలు న్యాయ విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందని నాయకులు అన్నారు. ఏజెన్సీ నుండి రాజకీయ పార్టీలను తరిమి కొట్టాలని ఆదివాసీ సంఘాల నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివాసీల పైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడులు చేస్తూ ఉంటే ఎందుకు స్పందించడం లేదని నిలిదిశారు.. బహుళజాతి విదేశీ విత్తన కంపెనీలను గిరిజనేతరులు ఏజెన్సీ లోకి తెచ్చి ఆదివాసీ రైతులను దగా చేస్తున్న వారిని వదిలి పెట్టేది లేదన్నారు. కాంగ్రెస్, భారాసా పార్టీలను అడ్డుపెట్టుకొని ఆదివాసీ రైతులను అప్పుల పాలు చేసి ఆత్మహత్యలు చేసుకునే విధంగా దారుణాలకు పాల్పడుతున్న కంపెనీ ఆర్గనైజర్ల



పైన క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. న్యాయవిద్య ఆదివాసీ సమాజానికి ఎంతో అవసరమని సీనియర్ న్యాయ వాదులు చింత సమ్మయ్య, పర్షిక సోమరాజు అన్నారు. ఏజెన్సీ యువత న్యాయ విద్య పై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ జాతి శ్రేయస్సు కోసం న్యాయ విద్య అభ్యసించి న్యాయం కోసం కోర్టుల్లో పోరాడాలన్నారు. ఏజెన్సీలో న్యాయం ఆదివాసీ సమాజానికి నేటికి అందడం లేదన్నారు. గోండ్వానా సంక్షేమపరిషత్ ఆధ్వర్యంలో ఏజెన్సీ న్యాయ కళాశాల ఏర్పాటు ఉద్యమం న్యాయమైనదన్నారు. ఈ న్యాయ కళాశాల ఉద్యమ సభలో రాష్ట్ర నాయకులు యాసం రాజు, ఇర్ప ప్రకాష్, జిఎస్పీ వర్కింగ్ ప్రసిడెంట్ పూనేం ప్రతాప్, వాసం నారాయణ, కణితి వెంకటకృష్ణ, తుర్స చంటి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ ప్రారంభోత్సవం చేసిన మంత్రి సీతక్క..

*ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,*



ములుగు జిల్లా కేంద్రంలో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా ఎస్పీ డా. శబరీష్. పి ఐపీఎస్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పోలీస్ అధికారులతో సమావేశాలు నిర్వహించేందుకుగాను కాన్ఫరెన్స్ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అలాగే జిల్లాలో నేషనల్ హైవే ఉన్నందున రోడ్డు ప్రమాదాలు తగ్గేందుకు కృషి చేయాలని, యువత మత్తు మాదకద్రవ్యాల బారిన పడకుండా గంజాయి సరఫరా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, మహిళలపై జరిగే నేరాలలో నేరస్థులతో కఠినంగా వ్యవహరించాలని అన్నారు, జిల్లాలో రోడ్డు భద్రత, మత్తు మాదక ద్రవ్యాల పై ప్రజలలో అవగాహన కలిగించేలా జిల్లా పోలీస్ యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. అలాగే ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో మహిళలపై జరిగే నేరాలను నివారించడంలో ములుగు జిల్లా పోలీస్ ముందుందని అన్నారు. అలాగే రోడ్డు భద్రత పై ప్రజలలో అవగాహన కలిగించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. మత్తు మాదక ద్రవ్యాల పై ప్రజలలో అవగాహన కలిగించే విధంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలియజేశారు. జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలతో ఫ్రెండ్లీ పోలీసు నినాదాన్ని అనుసరిస్తూనే నేరస్తులతో మాత్రం కఠినంగా వ్యవహరిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ, అడిషనల్ ఎస్పీ సదానందం, ములుగు డి.ఎస్.పి రవీందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ములుగు జిల్లా సిఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన సీఐ బండారి కుమార్

**వెంకటాపురం అర్బన్:** ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండలం లోని చేయూత ఫౌండేషన్ కార్యాలయం నందున వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకటాపురం పోలీస్ తిళీ। అక్బర్ భాష సహకారం తో ది। బండారి కుమార్ ఎస్సై కొప్పుల తిరుపతిరావు చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ బండారు కుమార్ మాట్లాడుతూ వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినండ్నీయమని చలివేంద్రం ఏర్పాటు చేయటం గొప్ప విషయం అని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సిఐ బండరు కుమార్ అన్నారు. చలివేంద్రానికి ఏర్పాటుకు సహకరించిన తిళీ। అక్బర్ బాషా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ పంజా శశి కుమార్ తిళీ। అక్బర్ బాషా బాలసాని ఆశ్వపతి అన్వర్ సలీం ఖలీల్ పల్నాటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు



# నిరుపేదల వరం ఇందిరమ్మ పథకం



**ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు. సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. రాఘవపట్నం గ్రామ ప్రజలు అధికారులకు సహకరించాలి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఇండ్లు లేని నిరుపేదలందరికి ఇల్లు నిర్మించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం మండలం లోని రాఘవపట్నం గ్రామంలో రూ.5 లక్షల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికిరాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. జిల్లాలో మొదటి సారిగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశామని అన్నారు. మోడల్ హౌస్‌ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. రామపట్నం గ్రామ ప్రజలు అధికారులకు సహకరించాలని, ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తు లలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటీ విడత ప్రభుత్వం మంజూరు చేస్తామని అన్నారు. రాఘవపట్నం వాగు ఇసుక కూడా, ఫ్రీగా తెచ్చుకునే విధంగా ఇబ్బంది లేకుండా కూడా ఫారెస్ట్ కూడా క్లియర్ చేస్తాం. ఆ పరిధిలో ఉన్న వాగులో ఇసుకను లోకల్ వాళ్లకు ఇసుక కూడా ఫ్రీగా తెచ్చుకోవచ్చని, సీఎం చెప్పడం జరిగిందని ఆమె అన్నారు. అదేవిధంగా రాఘవపట్నం రోడ్డును కూడా ఈ రెండు మూడు రోజులల్లా ఆ రోడ్డు ను మరమ్మతులు చెప్పిస్తానని మంత్రి అన్నారు. రోడ్డుమీద మంచిగా, పోవడానికి అవకాశం ఉంటది. గ్రామంలో నీటి సమస్య ఉందని నా దృష్టికి వచ్చిందని, బోర్ కూడా మరి మరొకటి వేపిస్తానని, మంత్రి అన్నారు. బోరు సమస్యని కలెక్టర్ రెండు రోజులలో బోర్ వేసే విధంగా చర్యలు తీసుకుంటారని ఆమె అన్నారు. ఇప్పలగడ్డ రాఘవపట్నం గ్రామాలలో బోర్ వేసే విధంగా చర్యలు తీసుకుంటామని, చెప్పేసి గ్రామపంచాయతీలో రెండు అడుగుతున్నారు ఖచ్చితంగా వేస్తాము కానీ ఫస్ట్ అయితే ఇక్కడ మరి మీరు ఎక్కడ వేసుకుంటే అందరు కూడా సెంటర్ ఉండాలి. తర్వాత, జువాలజిస్ట్ ఎవరైనా ఉంటే వారి ద్వారా కూడా సర్వే చేయించుకోండి. బోరుపడే విధంగా సర్వే చేయించారని ఆమె అన్నారు. ఇంకా రాబోయే కాలంలో కూడా మహిళా సంఘాలకు మనం కూడా ఈ మధ్యకాలంలో పెద్ద ఎత్తున ప్రభుత్వంవడ్డీ లేని రుణాలు ఇస్తున్నాం ఇస్తుందని, మహిళలు ఎవరైనా కుట్టు మిషన్లు ఉన్నా కూడా వాళ్లకు బట్టలు కొట్టే అటువంటి పని కూడా నేర్పించడం, వాళ్లకే వర్కులు ఇవ్వడం, ఈ గ్రామంలో రాబోయే కాలంలో ఇక్కడ మీకు ఎవరికైనా భూములు ఉంటే కూడా గోదాములు అలాంటి వాటికి కూడా గవర్నమెంట్ సపోర్ట్ చేస్తా ఉంది. అదేవిధంగా ఇక్కడ ఉన్నటువంటి పిల్లలు కూడా మరి ఏదైనా ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో కూడా ముందంజలోకి వచ్చే విధంగా తప్పకుండా సరి చేస్తామని అనేక రకాలుగా కృషి చేస్తా ఉన్నారు. బస్సు ఫ్రీగానే 200 యూనిట్ల ఇండ్ల కరెంటు ఫ్రీ గాని 500 గ్యాస్ కనెక్షన్ గాని అదే విధంగా రైతు పంట పండిస్తే కూడా 500 బోనస్ గాని ఇట్లాంటివి అన్నీ కూడా పెట్టడంతో పాటు మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇయ్యాలని మహిళలను ముందుకు తీసుకు రావాలి. మహిళా సంఘం లో ఉన్న ప్రతి మహిళకు మరి ఎవరైనా ఏమైె చనిపోతే 10 లక్షల వరకు ఇన్సూరెన్స్ ఇస్తామని, నిన్న 44 కోట్ల రూపాయలు అక్కడ నేను మీరందరూ టీవీలలో చూస్తుంటారు మీటింగ్లో, మహిళా సంఘం లో సభ్యురాలుగా ఉండి యాక్సిడెంట్ గా చనిపోతే 10 లక్షలు అది నా శాకనే ముఖ్యమంత్రి ఒప్పుకొని నిన్న చెక్కులు ఇవ్వడం జరిగింది. ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేస్తామని అన్నారు. మృతురాలి కుటుంబానికి సీతక్క అండ. పసర గ్రామానికి చెందిన ప్రాజెక్టునగర్ గ్రామంలో ఏఎన్ఎం గా సేవలు అందిస్తున్న జాకీనపల్లి సురేఖ గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతిచెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా సహకరిస్తానని వారికి అండగా నిలబడి ఆర్థిక సహాయాన్ని అందించారు. కిరణా షాప్ యజమానికి మంత్రి సీతక్క ఆర్థిక సాయం. పసర గ్రామానికి చెందిన బోళ్ల అశోక్ గత కొద్ది రోజుల క్రితం విద్యుత్ షాక్ తో దగ్ధమై సర్వసం కోల్పోగా వారికి మంత్రి సీతక్క అండగా నిలబడి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర్, ములుగు జిల్లా డిఎస్పి రవీందర్, గ్రంథాలయ చైర్మన్, ఎం పి డి ఓ, జోహార్ రెడ్డి, తహశీలదార్ సుజన్ కుమార్ , ఎంపీ ఓ శరత్ బాబు, పసర సిఐ రవీందర్, ఎస్ ఐ అచ్చు కమలాకర్, పంచాయతీ కార్యదర్శి సారయ్య, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, గ్రామ అధ్యక్షులు కంటెం సూర్యనారాయణ, కోరం రామ్మోహన్, లక్నవరం మత్స్య శాఖ చైర్మన్ పులుగుజు వెంకన్న, జెట్టి సోమయ్య, కాడబోయిన రవి, చింత క్రాంతి, బద్దం లింగారెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, అదేవిధంగా పసరా ఎస్ఐ అచ్చు కమలాకర్ తన సిబ్బంది తో బందోబస్తు నిర్వహించారు.

# కొండపర్తికి కోటి వెలుగులు



**తాడ్వాయి ప్రభాతవార్త(09 మార్చి)** ఓ మారుమూల కు గ్రామం రాష్ట గవర్నర్ యాదిలో పడటం ఎంతో అదృష్టమని జిల్లావ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలానికి కూతవేటు దూరంలో ప్రదానరోడ్డుకు 5 కిలోమిటర్లు ఉంటున్న కొండపర్తి గిరిజన గ్రామం ఇక్కడ దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి సమస్యలతో సతమతం అవుతున్నారు. అమాయక గిరిజనులు ఎవరికి ఏమి చేప్పుకోలేక అడవితల్లి ఓడిలో పెరిగారు ఉద్యోగం ఉపాది ప్రభుత్వ పథకాలు తెలువదు. రాష్టగవర్నర్ యాదిలో కొండపర్తి,,!!ఈగ్రమం రాష్టగవర్నర్ జిష్ణుదేవ్ శర్మ యాదిలో పడింది. ఎలాంటి అభివెద్దిలేని ఓమారుమూల గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధిచేయలని నామదిలో ఉందని శిశు, సంక్షేమ, గిరిజనశాఖల మంత్రిసీతక్క చెవినపడింది. కొండపర్తి పేరుచెప్పెను. సీతక్కమాటలకు ఏకీభవించిన గవర్నర్ ఓకె అనిగ్రీన్ సీగ్నల్ ఇచ్చెను. నెలవ్యవదిలోనె ఆగ్రామంలో పనులకు శ్రీకారంచుట్టెను. లక్షలాదిరూపాయలతో కమ్యునిటి భవనం, అంగన్ వాడిభవనం పోలాలకు సాగునీటికోసం ఒక్కొక్కటి సోలార్ ప్రాజెక్టును నిర్మాణం పూర్తయింది రెండుపంటలు సాగుకు ఆస్కారం కలిగింది. గిరిజనభూముల్లో బంగారం పండుతుంది. నెలవ్యవదిలో జరిగిపోయాయి ఐటిడిఏ ఏ ద్వార పనులు చకచక సాగుపోయాయి. ఇకమిగిలింది ఇందిరమ్మ ఇండ్లు, శంఖుస్తాపన, ప్రదానరోడ్డు నుంచి ఊరిలోకి తార్ రోడ్డు దీనికి భూమిపూజ ఉంది ఎల్లుండి ఈనెల 11 గవర్నర్ కొండపర్తి సందర్శన ఉంది. సీతక్కకృషితోనె మా ఊరుకు అభివృద్ధి!! సీతక్కకృషితోనెమా ఊరుకి అభివృద్ధని గ్రామస్తులంతా ముక్తకంటంతో చొబుతున్నారు. ఒకటెమిటి ఇంతటి అభివృద్ధి పనులు రాష్టంలో మరెక్కడా చూడలేదంటున్నారు. ఆ ఊరిలో ఏ సమస్యలేదు యువకు కూడ ఉపాది పనులు చూయించారు మహిళాసంఘూలకు స్వయం సాయక రుణాలు వడ్డీనివి ఇచ్చి ఉపాదిపరంగా పనులు చూయించారు. రాష్టగవర్నర్ ఈపనులను చూసెందుకు ప్రారంబానికి ఈనెల 11 కొండపర్తి వస్తున్నారు. ఊరంతా సంబరపడుతున్నామని అంటున్నారు .కని, విని ఎరుగని పనులు చేశారు. ఊరిని పోలీసులు రెండురోజుల ముందుగానె అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికె కలెక్టర్ నాలుగు దపాలసందర్శించి చూశారు. గవర్నర్ టీమ్ బృందం రెండుదపాలుగ వచ్చిపనులను పరశీలించి గవర్నర్ రాకకు దారులు సుగమం అయ్యాయి.

# ఏటూరునాగారం వార్త

## రైస్ మిల్లర్ల సమస్యలపై అసోసియేషన్ అధ్యక్షుడి ఫోకస్

**సమస్యలను పరిష్కరించాలంటూ మంత్రి సీతక్కను కలిసిన బాదం**

**బ్యాంకు గ్యారంటీ తొలగించాలి**

**మేడ్చల్ జిల్లాకు బియ్యం రవాణా నిలిపివేయాలి**



**ములుగు, మార్చి 9, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించేందుకు అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. గత సీజన్లో ఎఫ్ సి ఐ, సివిల్ సప్లై ల కారణంగా మిల్లర్లు ఆర్థికంగా నష్టపోయిన నేపథ్యంలో నూతనంగా అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బాదం ప్రవీణ్ రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి మంత్రి సీతక్క ద్వారా తీసుకెళ్లడం జరిగింది. ములుగు జిల్లాలో 1/70 కారణంగా 2024 25 సంవత్సరానికి ప్రభుత్వం ప్రతిపాదించినటువంటి బ్యాంకు గ్యారంటీ ఇవ్వడంలో మిల్లర్ యొక్క నిస్సహాయతను తెలియ చేయడం, ములుగు జిల్లా నుండి 605 ఎసికెల బియ్యాన్ని మేడ్చల్ జిల్లాకి డెలివరీ చేయలేమనీ స్పష్టం చేయడం జరిగింది. ములుగు జిల్లా కేంద్రం నుండి మేడ్చల్ జిల్లా బిబి నగర్ కు బియ్యాన్ని తీసుకెళ్లాలంటే ఒక ఏసీకే బియ్యానికి రూపాయిలు 50 వేలు ఖర్చు అవుతుందని ఇది మిల్లర్లపై అదనపు భారంగా పడుతుందని ఆయన మంత్రికి తెలిపారు. ఒకవేళ సీఎంఆర్ మిల్లింగ్ కనుక ఆగిపోతే రెండు నెలల వరకు హమాలిలు తిరిగి రారని ధాన్యం చాలా వరకు రంగు మారి సిఎం మార్కు పనికిరాకుండా పోయే ప్రమాదం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కేఎన్ఎమ్ 16 38, ఎంటీయులు 12 24 వెరైటీ ధాన్యంలను పూర్తిగా డ్యామేజ్ అయి ఓ టి ఆర్ అవుటన్ రావడం లేదని ఆయన ఆవేదన చెందారు. మిల్లర్లకు గుది బండగ మారిన ఈ రెండు రకాల ధాన్యం సాగును నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## తాడ్వాయిరోడ్ పనులపై నిర్లక్ష్యం ఎందుకో..?



**తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి09 )** మండల కేంద్రమైన తాడ్వాయిలో చేపట్టే రోడ్డు, డీవైడర్ పనులపై నిర్లక్షం ఎందుకో? అని ప్సయణికులు, ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏజౌన్సీ ప్రాంతం వైన తాడ్వాయిలో రోడ్డు అభివద్ధిచేయాలని ప్రభుత్వం నిదులని అయిదేండ్ల కిందట మంజూరిచేసింది. కాంట్రాక్టర్ నిర్లక్షమో నచేసిన పనులకు బిల్లులు చెల్లించకనో కాంట్రాక్టర్ అవస్తలు పడుతున్నారు. అదికారులు కూడ పట్టింపు లేనట్లు గ ఉంటున్నారు. ఈక్రమంలో మండలం పరిలోని ప్రజలు ప్రయణికులు ఇబ్బందులు పడుతున్నారు .వాహనదారులైతె పడరానిపాట్లు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తాడ్వాయిలొని డి ఆర్ డిపో నుంచి హరితాహోటల్ దాకడివైడర్ నిర్మించారు కానిపనులు నాణ్యతా లేకపోవడం ఇటీవాల కురిసిన బారీవర్షాలకు డీవైడర్ పోలీస్ స్టేషన్ నుంచి బస్టాండ్ ,అశ్రమహైస్కూల్, మసీద్, ఈఏరియాలలో ద్వంసమైంది. తిరిగి కొట్టుకపోయిన ప్రదేశాలలో మరమ్మత్తు పనులు చేపట్టలేదు. వాహనదారులకు రాత్రివేళలో యాక్రిడెంట్లు అవుతున్నాయి. అంతేకాకుండా పనులు పూర్తయెతె మండల ప్రజలకు సౌకర్యం కలుగును. కానిబిల్లులు వస్తెనె చేస్తామని కాంట్రాక్టర్ అంటున్నారు. పనులుచేస్తెనె బిల్లులని ప్రభుత్వం పట్టింపు లెనట్లుంది. ఇద్దరిమద్యన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాదిరూపాయల పనులు ప్రజలకు ఉపయేగ పడకుండా పోతున్నాయి. ఇదేరోడ్డు పక్కన తాడ్వాయిలో డ్రైనేజి పనులు చేపట్టిన కాంట్రాక్టర్ చక, చకాచేస్తున్నాడు. ఇప్పటికే పనులు ఆలస్యం అయినాయని, తొందరగా చేస్తున్నాడు. కాలువపనులకు అడ్డుగ ఉన్నటువంటి ఇండ్లను మిషన్లతొ కూలగొడుతున్నాడు. ఇప్పటికైన డివైడర్ పనులకు మోక్షం కలిగేనా అనిప్రశ్నిస్తున్నారు.

## రోజురోజుకు పెరుగుతున్న భానుడి భగభగలు!!

### పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు!!

### ఊపందుకున్న పండ్లు, పానీయాల విక్రయాలు!!

### రూ.50 ధర పలుకుతున్న కొబ్బరిబోండాలు

*(పరకాల ప్రభాత వార్త )*

భానుడు నిప్పులు కక్కుతున్నాడు. మార్చి తొలి వారంలోనే వేసవిని తలపించే వాతావరణం కనిపిస్తుంది. రోజురోజుకు పగటిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. పరకాల డివిజన్ లో గత మూడు రోజుల నుండి 36, 37, 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 11 గంటలు దాటితే చాలు ఎండ వేడిమికి తట్టుకోలేని పరిస్థితి నెలకొంది. బయటకు అడుగుపెట్టాలంటేనే జనం జంకుతున్నారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావడం లేదు. పొద్దస్తమానం ఎండ ఉంటుంది. రాత్రి అయ్యేసరికి చలి పెడుతుంది. ఇదిలా ఉంటే వేసవిని తట్టుకోవడానికి ప్రజలు చల్లని




పానీయాలను ఆశ్రయిస్తున్నారు. కొబ్బరిబోండాలు, పండ్లరసాలు, ఐస్ క్రీమ్ లు, కూల్ డ్రింక్స్, వాటర్ బాటిళ్ల విక్రయాలు జోరందుకున్నాయి. అలాగే ఎండ తీవ్రతకు నీరసించి పోకుండా పండ్లను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. మార్చిలోనే ఎండలు ముదరడంతో వ్యాపారులకు కూడా కలిసి వచ్చింది. కూల్ డ్రింక్స్ లో క్రిమిసంహారిక అవశేషాలు ఉన్నాయని ప్రచారంతో చాలామంది కొబ్బరిబోండాలు, పండ్ల రసాలను తాగడానికి ఆసక్తి చూపుతున్నారు. స్థానికంగా కొబ్బరిబొండాలు తగినంత దిగుమతి లేకపోవడంతో ఆంధ్ర నుండి విక్రయదారులు తీసుకొస్తున్నారు. దీంతో కాయ నాణ్యతను బట్టి రూ.50 నుండి 60 వరకు కొబ్బరిబొండాలను విక్రయిస్తున్నారు. అలాగే పండ్ల ధరలు పెరగడంతో వాటి రసాల రేట్లు కూడా పెంచారు. పండ్లరసాలు రకాలను బట్టి రూ.20 నుండి 40 వరకు అమ్ముతున్నారు. ఈ సీజన్ లో ద్రాక్ష పండ్ల విక్రయాలు అధికంగా జరుగుతున్నాయి. వీటికి కిలో రూ.120 నుంచి 150 వరకు పలుకుతుంది. అలాగే పేదోడి ఫ్రిడ్జ్ గా పేరొందిన మట్టికుండలా కొనుగోలు కూడా మొదలయ్యాయి. పరకాల పట్టణంలో సీజనల్ వ్యాపారాలతో వందలాది మంది ఉపాధి పొందుతున్నారు. పట్టణంలో ఎక్కడ చూసిన వీటి విక్రయాలు కనిపిస్తున్నాయి.

## టిఆర్పిఎస్ మండల అధ్యక్షునిగా సామల మధుసూదన్ ఎన్నిక.

*శాయంపేట, మార్చి 9, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల అధ్యక్షునిగా సామల మధుసూదన్ ఎన్నికయ్యారని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య వెల్లడించారు. మండల కేంద్రంలోని పద్మశాలి భవన ప్రాంగణంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఈ ఎన్నిక నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ పోటీలో కొప్పుల గ్రామానికి చెందిన సామల మధుసూదన్,మండల కేంద్రానికి చెందిన వంగరి సాంబయ్య, పెద్దకోడపాక గ్రామానికి చెందిన పల్నాటి జలంధర్ బరిలో ఉండగా అధ్యక్షత పదవిని సామల మధుసూదన్ ను 12 గ్రామాల సంఘం సభ్యులు ఏకగ్రీవం చేశారని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల మధుసూదన్ మాట్లాడుతూ పద్మశాలి హక్కుల కోసం కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు కృషి చేసిన పద్మశాలి కుల బంధువులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బిల్లా యాదగిరి, మండల పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెసరు

*పరకాల మార్చి 9 (ప్రభాత వార్త )*

పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన బొమ్మగాని నర్మద అశోక్ గౌడ్ కూతురు శివరాంజిని రాజు గౌడ్ వివాహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయచందర్



రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బయ్య పైడి, కార్యదర్శి రవ్వ శివప్రసాద్, బీజేవైఎం అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బండి శ్రవణ్ కుమార్, కోరుకొప్పుల నాగరాజు, కోరుకొప్పుల ప్రశాంత్,వేముల సురేష్,కందకట్ల రమేష్, బొమ్మగాని శ్రీను, గాజే రాములు,కోరుకొప్పుల సురేష్, గండు అ ఖిల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

### ఎం ఎస్ పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ

*మార్చి 9, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి , వర్గీకరణ అమలు చేసే వరకుఅన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూఆదివారం హనుమకొండ ఏకశిలా పార్కులో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి, ఎం ఈ ఎఫ్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జరులుగుతున్న రిలే దీక్షకుముఖ్య అతిథిగా ఎం ఎస్ పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ



హాజరై ప్రారంభించారు. దీక్షను ఉద్దేశించి మందకుమార్ మాదిగ మాట్లాడుతూ తక్షణమే ఎస్సీల వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించాలని, వర్గీకరణ అమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియమాకాలు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దీక్షలు తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు జరుగుతాయని అన్నారు.ఈ దీక్షలో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద జన్ను దినేష్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ మంద రాజు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ, ఎం ఈ ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంద చిన్నరాజు మాదిగ, ఎం వై ఎస్ జాతీయ నాయకులు చేతాళ్ల శివ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు దరిగి శ్రీనివాస్ మాదిగ, ఎం ఈ ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ తోట శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సుంచు రజిని కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఆర్టీసీ నాయకులు బట్టు స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొక్క రాజేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ మంద వర్ధన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు ఎర్ర రాము మాదిగ ,వస్కుల రాకేష్ మాదిగ ,సారం రమేష్ మాదిగ ,నద్దునూరి కిరణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కృషి..

### వరంగల్ మేయర్ .గుండు సుధరాణి...

*హన్మకొండ బ్యూరో.మార్చి 9,(ప్రభాత వార్త)*

పద్మశలీల ఆర్థిక బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వరంగల్ మేయర్ గుండు సుధారాణి అన్నారు.ఆదివారం హైదరాబాద్ లో జరిగిన అఖిల భారత పద్మశాలి ల మహ సభలో ఆమె ప్రసంగించారు.పద్మశాలి ల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషించ తగ్గ విషయం అన్నారు.గత ప్రభుత్వాలు చేనేత కార్మికుల కోసం ఏమి చేయలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో పద్మశాలి ల కు న్యాయం జరుతుందనే నమ్మకం కల్గుతుంది అని అన్నారు.స్వర్గీయ కొండా లక్ష్మన్ బాపూజీ స్ఫూర్తితో అఖిల భారత పద్మశాలి అధ్యక్షుడు కండగట్ల స్వామి ముందుకు పోతున్నట్టు ఆమె ప్రసంగించారు.రాష్ట్ర అధ్యక్షుడు మురళీ, మధ్యప్రదేశ్ ఐ ఏ ఎస్ అధికారి నరహరి పద్మశాలి ఐక్యత కోసం పోరాడు తున్నట్లు ఆమె అన్నారు.చేనేత కార్మికుల ఆర్థిక బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని,బీసీ కుల గణన అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన ఘనత రేవంత్ రెడ్డి కి దక్కింది అన్నారు. బి సి కుల గణన చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.




## రోడ్లమీద అక్రమ వ్యాపారాలె న్నో !

### ఇరుకు రోడ్లపై దందా !

### చోద్యం చూస్తున్న పోలీస్ పురపాలకం ఫాత్ వేలు లేవు...

### ఆర్ అండ్ బి అడ్రస్ లేదు

*( పరకాల ప్రభాత వార్త )*

ప్రధాన రహదారులపైనే నడిరోడ్డు మీద తోపుడు బండ్లు పెట్టుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న పట్టింపులేని పురకులు. ఒక సందులో స్టూలు పెట్టుకొని టీ కొట్టు నడిపించుకుంటూ జీవనం గడుపుతున్న ఒకరిని దయ దక్షి ణ్యమని చూడకుండా తొలగించాలని ఆదేశించడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. పరకాల నుంచి వెళ్లే ప్రధాన రహదారులైన హన్మకొండ, భూపాలపల్లి, హుజూరాబాద్ మొగళ్లపల్లి రూట్లో పురపాలక సంఘం ముందు ఉన్న ఫాత్ వేల స్థలంలో తోపుడు




బండ్లు,డేరాలు వేసుకుని పెద్ద మొత్తంలో వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారిపై పురపాలకంతో పాటు ఏ ఒక్క శాఖధికారులు సంవత్సరాలుగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఫాత్ వేలను నిర్మించి పట్టణ రహదారులను సుందరీకరించాలని హామీ, బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద నిర్మించాల్సి న జంక్షన్ నిర్మాణం వెనక అనేక కుట్రలు జరుగుతున్నాయి. ఇక్కడ ఇరుకు రోడ్లు, నిత్యం ప్రమాదాలు జరిగే రహదారులు నాలుగు జంక్షన్ ఏర్పాటు నుంచే వెళుతుంటాయి. ఇక్కడ దుర్భర పరిస్థితులపై ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించింది లేదని అసలు రోడ్డు భవనాలు అనే శాఖ ఒకటి ఉందా అని జనం అయోమయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ఇబ్బందులు జనం ఎదుర్కొంటున్న ప్రమాదాలు జరుగుతున్న పరకాల పురపాలక సంఘం, పరకాల పోలీసులు పట్టించుకోకపోవడం గమనార్హం. వీధుల్లో గానీ , నడిరోడ్డు మీద వెలిసిన తోపుడు బండ్లు, దేరాను ఒకరిని తీసి, మరొకరు చేదు అని కాకుండా సమానంగా, న్యాయంగా అన్నింటిని తొలగించి జనాలకు న్యాయం చేయాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. అదే సంపూర్ణ సార్ధకత అనిపించుకుంటుందని పరువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కులానికి ఇంత అంటే తల పిడికెడు అన్న చందంగా చర్యలు తీసుకోవడం శ్రేయస్కరం. ఇది అందరూ హర్షించే చర్య అవుతుంది.

## బుల్లెట్ ఎక్కిన మాజీ మంత్రి ఎర్రబెల్లి..

*హన్మకొండ బ్యూరో.మార్చి 9.(ప్రభాత వార్త*

ఆది వారం ఏర్పాటు చేసిన ఆటో షో కార్యక్రమంలో సందడి చేసిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు బుల్లెట్ వాహనం ఎక్కి సందడి చేశారు.బుల్లెట్టు తనకి ఇష్టం అంటూ బండెక్కి సందడి చేసినారు.హనంకొండ జిల్లా, హయగ్రీవ చారి మైదానంలో నమస్తే తెలంగాణా తెలంగాణ టుడే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో షో కార్యక్రమంలో లో విశిష్ట అతిథి గా హాజరై అక్కడ ఏర్పాటు చేసిన వాహనాల వివరాలు తెలుసుకొని ప్రతీ యేటా తన ట్రస్ట్ ధ్వారా వికలాంగులకు స్కూటీలు పంపిణీ చేస్తానని, కానీ ఇక్కడున్నా ఎలక్ట్రికల్



స్కూటీ లు చాలా చౌకాగా, కాలుష్య రహితంగా, ప్రతీ పేదవాడికి అందుబాటులో ఉన్నాయ్ అని అన్నారు. నేను కూడా ఈ ఎలక్ట్రికల్ స్కూటీ యాజమాన్యం తో మాట్లాడి వివరాలు తెలుసుకుంటానని, ఇంత మంచి ప్రోగ్రాం చేసినందుకు ఈ యాజమాన్యానికి ధన్యవాదములు ఆయన తెలిపారు.

## దుర్గామాతకు ఘనంగా తిరుగువారం పండుగ

**నర్మెట, మార్చి9 ప్రభాతవార్త :**

నర్మెట మండల కేంద్రంలోని గత పదిసంవత్సరాల క్రితం నిర్మాణం చేసిన దుర్గామాత ఆలయం ఆరు సంవత్సరముల నుండి దుర్గామాతకు



ఎలాంటి మొక్కులు చెల్లించుకోలేదు. గత నెల ఆలయ కమిటీ అధ్యక్షుని బూస అంజయ్య కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో పూర్తిచేసి గత శనివారం రోజున భక్తులు ఘనంగా బోనాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం రోజు సందర్భంగా దుర్గామాతకు బియ్యం నూతన వస్త్రాలు సమర్పించుకొని పిల్లాపాపలు చల్లంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆ దుర్గామాతను కోరుకున్నారు.

## గోదావరి జలాలు విడుదల చేయాలని ధర్నా

**బచ్చన్నపేట, మార్చి9 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో యాసంగి పంటకు నీరుఅందక వరిపంటలు ఎండిపోవడంతో రైతన్నలను దిక్కుతోచని స్థితిలో ఆందోళన పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మాజీ



సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో యాసంగి పంటకు నీరు అందక వరిపంటలు ఎండిపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో ఆందోళన పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాలకు వెంటనే సాగునీరు అందించాలని స్థానిక చౌరస్తాలో వివిధ గ్రామాల రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుంచి బచ్చన్నపేట మండలం గోదావరి జలాలతో సస్యశ్యామలమైందన్నారు. గత సంవత్సరాల మాదిరిగానే బచ్చన్నపేట మండలానికి గోదావరి నీళ్లు వస్తాయని ఉద్దేశంతో ప్రతీరైతు తన పొలంలో వరిపంట వేశారన్నారు.

## సర్వాయిపాపన్న జిల్లాగా ప్రభుత్వం గెజిట్ విడుదల చేయాలి

**రఘునాథపల్లి, మార్చి9 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా కేంద్రంలో ఈ నెల 21 నిర్వహించే ఒక రోజు నిర్వహించే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో వై.కుమార్‌గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతు కాంగ్రేస్ పార్టీ కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన వాగ్దానం మేరకు జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ప్రభుత్వం గెజిట్ విడుదల చేయలని జనగామ కలెక్టర్ ఆఫీస్ వద్ద ఒక్కరోజు దీక్ష కోసం సన్నహక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్నీ వర్గాల ప్రజలు కుల, మతాలకు అతీతంగా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తిని మురహరి గౌడ్, కొప్పుల రవీందర్ గౌడ్, బండికుమార్, నూనె ముంతల యాకస్వామి, రంగురాజు, కోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## వర్గీకరణ తర్వాతే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

**రఘునాథపల్లి, మార్చి9 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలకేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు సుంచు సురేందర్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్ బ్యూరో నాయకులు బొడ్డు దయాకర్ మాదిగ పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ప్రకారమే తెలంగాణలో ఉద్యోగాల ఫలితాలను విడుదల చేయాలని, అప్పటివరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా విడుదల చేస్తున్న ప్రకటన నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపడతామని, అందుకోసం



క్యాబినెట్ తీర్మానం మేరకు మార్చి 12వరకు అసెంబ్లీలో వర్గీకరణ చట్టం చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, నేడు అది పూర్తవకుండానే గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను విడుదల చేస్తామని టీజీపీఎస్సీ ద్వారా ప్రకటన చేసి మాదిగ, మాదిగ ఉపకులాలకు, ఎస్సీల్లో ఉన్న ఇతర కులాలకు అన్యాయం చేయచూస్తున్నారని, మాలల ఒత్తిడికి తలొగ్గడం కాదని, ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు ఉద్యోగ ఫలితాల ప్రకటన, నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మాదిగల ఆవేదన ఆవేశంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టకముందే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ మాదిగ జేఏసీ నాయకులు సింగపురం జగన్, మారపాక రవి, తాటికొండ సురేష్, షాడ కుమార్, గుర్రం యాదగిరి, కొడిదేటి కుమార్, తాల్లపల్లి కుమార్, దర్శనాల రవి, మచ్చ అబ్బయ్య, గడ్డం ఆనందం, భైరపాక నర్సింగరావు, ఎంఆర్పిఎస్ నాయకులు మరపాక రఘు వంశి, అరూరి దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

**రఘునాథపల్లి, మార్చి9 ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని సిపిఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న హెచ్చరించారు. ఆదివారం మండలంలోని బానాజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన మహాసభలో ఆది సాయన్న ముఖ్య అతిథిగా పాల్గొని సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థగతంగా పార్టీ బలోపేతం కొరకు ప్రతీఒక్కరు కృషి చేయాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ తరఫున పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకోవాలన్నారు. అదేవిధంగా యాసంగి సీజన్లో వరిపంట వేసిన రైతులకు సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని వెంటనే దేవాదుల కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. అధికారులు విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పొగాకు రైతుకు పండించిన పంటకు సరైన ధరలేక దళారుల వల్ల పొగాకు రైతులు నష్టపోతున్నారని వాపోయారు. అనంతరం బానాజీ పేట గ్రామంలో సిపిఐ పార్టీ నూతన కమిటీని ఎన్నుకోగా సిపిఐ పార్టీ కార్యదర్శిగా ముప్పిడి ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా ఉడుగుల జయమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి, శాడ ఎల్లయ్య, శాడ పార్వతమ్మ, కుమారస్వామి, నర్సయ్య, వెంకన్న, ఎల్లయ్య, చాట్ల లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## హోళీ పండుగ ఖికోలాఖి టం పల్లెల్లో మొదలైన కాముడి ఆటలు

### హోలీకి ముందు నుంచే సందడి

### పిల్లల నుంచి పెద్దల వరకు సంబురం

**(పరకాల ప్రభాత వార్త )**

హోలీ పండుగ సంబరాలు పల్లెల్లో రంగ రంగ వైభవంగా కొనసాగుతున్నాయి. జాజిరి ఆటలాడుతూ చిన్నారులు కోలాహలం సృష్టిస్తున్నారు. ఫాల్గుణ మాసంలో వచ్చే రంగుల హోలీకి ముందు ఈ ఆటను పల్లెలో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా.. కులమతాలకతీతంగా ఆడుకుంటారు. ఒకప్పుడు ఈ ఆటకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. కాముడి పౌర్ణమికి తొమ్మిది రోజుల ముందు నుంచే గ్రామాల్లో ప్రతి రోజూ సాయంత్రం సందడి మొదలయ్యేది. మగ పిల్లలు కోలలతో.. ఆడ పిల్లలైతే చప్పట్లతో పసందైన పాటలు పాడుతూ.. ఇంటింటికీ తిరుగుతూ.. వడ్లు, మక్కలతోపాటు డబ్బులూ తీసుకునేవారు. పిల్లలే కాకుండా యువకులు, నడి వయసు కులు కూడా ఆడేవారు. పౌర్ణమికి రెండు మూడు రోజుల ముందు ఊరు ఊరంతా తిరిగి కానుకలు సేకరించేవారు. ఇటు మహిళలు కూడా జట్లుగా ఏర్పడి ఇంటింటికీ వెళ్లే వారు. కాముడి దహనం వరకు జాజిరి ఆడేవారు. కోలలను కామున్ని దహించే మంటల్లో వేసేవారు. వచ్చిన డబ్బు, ఇతర కానుకలను పంచుకోవడమో.. లేదంటే హోలీ రోజు దావ త్ కోసమో ఖర్చు చేసే వారు. గతంలో ఇదంతా ఒక పండుగలా జరిగేది. ఈ ఆట ఎప్పుడు.. ఎక్కడ పుట్టిందో ఇదమిద్దంగా తెలియకున్నా తెలంగాణ సంస్కృతిలో మాత్రం ఇమిడి పోయింది. తరాలుగా వస్తున్న ఈ సంప్రదాయం కాస్త వన్నె తగ్గినా పల్లెల్లో ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నది. చిలిపి పాటల చిత్రాలు..పల్లెల్లో పాడుకునే జాజిరి పాటలు కొన్ని వందల్లో ఉండచ్చు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో పాట బాగా ప్రాచుర్యం పొందింది. ఈ పాటల్లో కష్టాలుంటాయి. కన్నీళ్లూ ఉంటాయి. సంతోషాలు, ఆనందాలూ ఉంటాయి. వరంగల్ జిల్లాలో కొన్ని పాటల్లో భావాలు ఎంతో లోతుగా ఉంటాయి. 'రింగుడు బిల్లా.. రూపాయి దండా.. దండకాదురా దామెర మొగ్గ..' ఈ పాటలో హాస్యం, విజ్ఞానం కలగలిపి ఉంటుంది. మరో ప్రాచుర్యంలో ఉన్న పాట 'కోతిపుట్టుడెందుకు.. కొమ్మలెక్కోతందుకు. కొమ్మలెక్కుడెందుకు' ఇలా మొదలైన పాట 'వాన కొట్టుడెందుకు.. వడ్లు వండెతందుకు.. వడ్లు వండుడెందుకు.. బువ్వ తినే తందుకు'తో ముగుస్తుంది. ఈ పాట పిల్లలకు ఎంతో విజ్ఞానాన్ని అందిస్తుంది. దేవుడు కరుణిస్తే వానలు కురుస్తాయని, వానలు కురుస్తే పంటలు పండుతాయని, పంటలు పండితేనే మనం బతుకగలుగుతామనే భావం ఇందులో ఉన్నది. ఇంకో పాట గురించి కూడా చెప్పుకోవచ్చు. 'కట్ట పొంట కట్ట పొంట కర్రావువాయె.. కర్రావు కొమ్ముకు ఏమేంబాయె..' ఈ పాట పశువులకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తుంది. ఇలా కొన్ని వందల పాటలు తొమ్మిది రోజులు పల్లెలను ఉర్రూతలూగిస్తాయి. ఎలాంటి శిక్షణ లేకున్నా పిల్లలు ఈ పాటలను వారసత్వంగా స్వీకరించి కోలలు లయబద్ధంగా కొడుతూ.. పాడుతూ ఉంటే వినసొంపుగా అనిపిస్తాయి. మారుతున్న జనరేషన్‌కు తగినట్టు ఇప్పుడు కొన్ని కొన్ని కొత్త పాటలను కూడా అక్కడక్కడా కైగడుతున్నారు. అనాదిగా వస్తున్న ఆచారం..జాజిరి ఆట చివరి రోజు గ్రామ కూడలిలో కామదహనం కార్యక్రమం నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారం. అలాగే గ్రామ మహిళలు కట్టెలు, పేడ, ఉనుకతో చేసిన పిడకలు వేసి కామదహనం చుట్టూ నీళ్లు పోస్తూ ప్రదక్షి ణలు చేస్తుంటారు. ఈ నెల 13న కామదహనం, 14న హోళీ పండుగ వస్తుండగా, ఇప్పటికే పల్లెల్లో జాజిరి ఆటలు మొదలయ్యాయి. ప్రతి రోజూ సాయంత్రం కోలల చప్పుళ్లతో జాన పదాలు గుబాళిస్తున్నాయి.

## డ్రైనేజీ గోడల ధ్వంసం పరిశీలించిన అధికారులు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో నాలుగు రోడ్ల విస్తరణలో భాగంగా ఇరువైపులా డ్రైనేజీ మురికి కాలువ నిర్మాణం చేపట్టారు. మురికి కాలువ పక్కన గల మండల కేంద్రానికి చెందిన ఖమ్మంపాటి రమేష్, శ్రీనివాస్ లు తమ దుకాణానికి దారి ఇబ్బందిగా ఉందని ధ్వంసం చేయడంతో ఫిర్యాదును అందుకున్న రోడ్డు భవనాల సిబ్బంది పరిశీలించి వ్యాపారులతో వాగ్వాదానికి దిగి తిరిగి నిర్మించాలని ఆదేశించారు. అంతేకాకుండా దీని పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. దీనిపై ఎస్ఐ ని వివరణ కోరగా స్పందించలేదు. కాగా వ్యాపారులు ధ్వంసం చేసిన గోడలను తిరిగి నిర్మిస్తామని అధికారులకు హామీ ఇచ్చారు.

# గిరిజన బాలికల వసతి గృహానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి

## -బాలికల విద్యాభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహ ప్రాంగణంలో నూతన భవన నిర్మాణానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపిన చేసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన బాలికల వసతి కోసం 1.57 కోటి యాభై ఏడు లక్షల రూపాయలతో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువుకోవడానికి అన్ని సౌకర్యాలతో కూడిన అదునాతన భవనం నిర్మించబోతున్నామని విద్యార్థులు చదువు కోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందించి వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతానన్నారు. బాలికలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలన్నారు. పాఠశాల వంటశాల, భోజనశాల, పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కోతుల బెడద లేకుండా ఉండటానికి హాస్టల్లో ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన 19వ వార్డు సీనియర్ కాంగ్రెస్ నాయకులు స్వాతంత్ర్య సమరయోధులు కీ.శే.కీసరి ముత్తయ్య సతీమణి కీసరి ముత్తమ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి స్వగృహానికి వెళ్లి కీసరి ముత్తమ్మ కుమారులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీసరి నరేందర్, కీసరి వెంకటేశ్వర్లును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధూకర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములకల సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేషన, పేరం బాబురావు, నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం భరత్‌రెడ్డి, రామగోని శ్రీనివాస్, కొయ్యడి సంపత్, గీరగాని రమేషన, కొప్పు అశోక్, ధోని చేరాలు, కొండి రాజేష్ పాల్గొన్నారు.

## భారతి మహిళా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త




పట్టణంలోని భారతి మహిళా మండలి అధ్యక్షురాలు పెరుక కరుణ ఆధ్వర్యంలో 13వ వార్డు రామాలయం వీధిలో అంతర్జాతీయ మహిళా దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలచే ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అతిథులకు శాలువా మిఠాయిలతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు పెరిక కరుణ మాట్లాడుతూ భారతి మహిళా మండలి నర్సంపేటలో 1999 సంవత్సరంలో నిర్వహించగా అనేక మహిళలకు కుట్టు మిషన్, మగ్గం, పెయింటింగ్స్, శిక్షణ కేంద్రాలతో అనేక రకాలుగా కుటుంబ కలహాలు అనేక రకాల కౌన్సిలింగ్‌తో సహాయం చేస్తూ ఎన్నో కుటుంబ జీవితాలకు, రానున్న ముందు తరాలకు ఆదర్శంగా ఈ భారతి మహిళా మండలి నిలబడింది. మహిళ వంట ఇంటి గృహిణియే కాకుండా అంతరిక్ష శాస్త్రవేత్తలుగా ఎదిగి సమాజాభివృద్ధిలో చైతన్య వెలుగులో ఉంటున్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ సెల్‌ఫోన్‌లో జీవిత లక్ష్యాలు కాదు వయసులో పెద్దవారిని గౌరవిస్తూ మానవత్వ విలువలు కాపాడడం ప్రతి మహిళ కర్తవ్యం అని గుర్తు చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు ఇప్పటికీ కొనసాగుతూ చేస్తున్నందు సహకరిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మ్యూజికల్ చైర్ సూది దారం చెందేల గోలి ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తూ అతిథులకు ఘనంగా శాలువా పుష్పగుచ్ఛాలు మిఠాయిలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాతం సౌమ్య, మర్రి రాధిక, జి.జ్యోతిరాణి, పుట్ట సునిత, పెండం రాజేశ్వరి, కాంతమ్మ, గుర్రపు అరుణ, విజయలక్ష్మి, రజిత, దుర్గ భవాని, యుగేందర్, నాగరాజు, తదితర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## షాపును ప్రారంభించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ, మార్చి 9, ప్రభాతవార్త

మండలంలోని వెంకటాపురం గ్రామంలో భూక్య వెంకట్రాం నూతన కిరాణం షాపును టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ప్రారంభించి యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యవక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, మార్కెట్ కమిటి డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, వెంకటాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు వంగాల బాబు, జాటోతు హట్యా, పోలబోయిన వెంకన్న, సత్యనారాయణ, మల్లయ్య, శ్రీను పాల్గొన్నారు.



## నూతన విద్యావిధానంతో విద్యారంగంలో పొంచి ఉన్న ప్రమాదం: డిటిఎఫ్

నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త



నూతన విద్యా విధానంతో విద్యారంగంలో ప్రమాదం పొంచి ఉందని, దీన్ని ప్రతిఘటించవలసిన అవసరం విద్యా అభిమానులపై ఉందని డిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.యాకయ్య అన్నారు. నర్సంపేట పట్టణంలోని హనుమాన్ దేవాల్ పాఠశాలలో ఆదివారం డిటిఎఫ్ మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.యాకయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంతో సామాన్యులకు విద్య అందని పరిస్థితులు ఉన్నాయన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా కాషాయ కారణంకు నూతన విద్యా విధానము తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యావంతుడు వ్యతిరేకించవలసిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నర్సంపేట మండల శాఖ డిటిఎఫ్ కమిటిని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎస్‌కే. సర్దార్, ప్రధాన కార్యదర్శి కొర్ర రమేష్, జిల్లా కౌన్సిలర్లుగా దార్ల రవీందర్, ఎస్.విజయ, కే.కొమ్మయ్య, బి.రఘుపతి, మండల అధ్యక్షులుగా కే.విజయ, బి. వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా పాలడుగుల రాజేందర్, గుగులోతు బిక్షపతి, బి.శోభన్‌కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా జీ.బుచ్చిరాములు, సభ్యులుగా శ్రీనివాసరావు, మర్ద వెంకటేశ్వర్లు, ఎంపికైనట్లు ఎన్నికల అధికారి దార్ల రవీందర్, పరిశీలకులు యాకయ్యలుగా ప్రకటించారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ జిల్లా పూర్వ అధ్యక్షులు గుంటి రామచందర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్, నల్లబెల్లి అధ్యక్షులు పూజారి రవి, ఎండి ఖాజామైనోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

ఖానాపురం, మార్చి 9, ప్రభాతవార్త



మండలంలోని మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఎద్దు రాములు పెద్ద కుమారుడు ఎద్దు చితేష్ యాదవ్ వివాహ మహోత్సవానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి హాజరై నూతన దంపతులు కృష్ణలేఖ చితేష్ యాదవ్‌లకు శుభాశీస్సులు తెలియజేశారు. మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, వల్లెపు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పూలునాయక్, తేజావత్ బాబు, ఆబోతు అశోక్, ఏషబోయిన పురుషోత్తం, భూషబోయిన రాజు, ఆబోతు రాజు, దబెటి ఉపేందర్; బొల్లు మురళి, తోట్ల వెంకన్న గొంది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త

ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ 303 వరంగల్ ఎలక్ట్ గవర్నరల్ అండ్ నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా.పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాలలో గుర్తింపు పొందిన ఉత్తమ మహిళలకు సన్మానించారు. చిన్నతనం నుండి ఎంతో కష్టపడి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తూ, మహిళలను చైతన్య పరుస్తూ అంగన్‌వాడి రాష్ట్ర అధ్యక్షురాలుగా ఉన్నటువంటి నల్లభారతిని, జిల్లా కానంరగెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, ఏఎన్ఎం రజితతో పాటు పలువురిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆడెపు సదానందం, సంకినేని కృష్ణ, కాంతారావు, మల్లేష్, అహ్మద్‌పాషా పాల్గొన్నారు.



# అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**పేదింటి ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి పథకం గొప్పవరం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రూ.20.20 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**30 మంది కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ**



*రేగొండ, మార్చి 9 ప్రభాతవార్త :*

అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని పలు గ్రామాలల్లో ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రూ.20.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని రామన్నగూడెం తండాలో రామన్నగూడెం నుండి బుద్దారం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం తిరుమలగిరి నుండి జగ్గయ్యపేట వరకు బీటీ రోడ్డు, రేగొండ లో సైడ్ డ్రైనేజీ, దమ్మన్నపేటలో కొత్తగా నిర్మాణం చేసిన జీపీ బిల్డింగ్ ను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కనిపర్తి, నాగుర్లపల్లి, రేపాక, పొనగండ్ల, గూడెపల్లి, భాగిర్థిపేట, కొత్తపల్లిగోరి లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రేపాకలో రేపాక నుండి జోగయ్యపల్లి వరకు బీటీ రోడ్డు, పోచంపల్లిలో పోచంపల్లి నుండి దుంపిళ్లపల్లి వరకు బీటీ రోడ్డు, మడతపల్లిలో మడతపల్లి నుండి పొనగండ్ల వరకు బీటీ రోడ్డు, భాగిర్తిపేట పేటలో భాగిర్తిపేట నుండి రేగొండ వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుల్తాన్ పూర్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయానికి ప్రహారీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గ్రామాల అభివృద్దే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని తెలిపారు. ఉచిత ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లుగా మహిళలను చేయడం ప్రజా ప్రభుత్వం చేపట్టిన విజయమని అన్నారు. ప్రతీ మహిళ ఆర్థికంగా ఎదగాలని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలని, అన్ని రంగాల్లో వారిని ముందంజలో ఉంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఉచిత ప్రయాణం నుంచి బస్సు ఓనర్లుగా మహిళలను మార్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని అన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు రూ.30,03,480 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి పథకం గొప్ప వరం అని ఎమ్మెల్యే అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపిల్లలకు ఆర్థికంగా ఆదుకుంటున్నదని అన్నారు. నియోజకవర్గంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, జిల్లా నాయకులు పున్నం రవి, మోడం ఉమేష్ గౌడ్, పట్టెం శంకర్, నిమ్మల విజేందర్, రొంటల వెంకటస్వామి, అకుతోట తిరుపతి, కేశిరెడ్డి ప్రతాపరెడ్డి, ముద్దమల్ల రవి, గంగుల రమణారెడ్డి, బొజ్జం రవి, గొండె సురేష్, రాస ధర్మేందర్, కుసుంబ నరహరి, సూదనబోయిన ఓం ప్రకాష్, చిగురు మామిడి కుమారస్వామి, కోలేపాక సాంబయ్య, మేకల రవికుమార్, కాశెట్టి రాజయ్య, బండి సాయిలు, సిద్ధ కర్ణాకర్, ఐలి శ్రీధర్ గౌడ్, నడిపెల్లి శ్రీనివాసరావు, గుగులోతు వీరు నాయక్, బానోతు రవీందర్, బండి మల్లయ్య, లింగంపల్లి రామారావు, బోయిని వినోద్, మండల తిరుపతి, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రమదాదేవి, యూత్ నాయకులు కోయిల క్రాంతి, పున్నం ప్రవీణ్, రాస ప్రశాంత్, తోట్ల తిరుపతి తది

# దమ్మన్నపేటలో గ్రామపంచాయతీ భవనం ప్రారంభం

*రేగొండ మార్చి 9 ప్రభాతవార్త :*

మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించి నూతన భవనాన్ని ప్రారంభించారు. ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, నాయకులు ఎర్రబెల్లి రవీందర్ రావు, పున్నం రవి, మోడెమ్ ఉమేష్ గౌడ్, పత్తి ప్రభాకర్, తాసిల్దార్ శ్వేతారావు, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



# కార్మికుల హక్కుల సాధనకు బీఎంహెచ్ కృషి

**బిఎంఎస్ జాతీయ నేత లక్ష్మారెడ్డి**

*భూపాలపల్లి, మార్చి 09, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికుల హక్కుల సాధనకు బీఎంఎస్ నిరంతరాయంగా కృషి చేస్తోందని ఆలిండియా కోల్ సెక్టార్ ఇన్చార్జి కొత్తకాపు లక్ష్మా రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఎంఎస్ కార్యాలయంలో శనివారం రాత్రి జరిగిన కార్మిక పోరాట కార్యాచరణ సమావేశంలో ఆయన మాట్లాడారు. గెలిచిన యూనియన్లు సంవత్సరకాలంగా కార్మికులకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కార్మికులకు పీఎఫ్ పెంపు, సీఎం పిఎఫ్ కుంభకోణంపై సిబిఐ చేత విచారణ జరిపించాలని, క్వార్టర్స్ సదుపాయం పై బీఎంఎస్ పోరాటం చేస్తోందన్నారు. కార్మికుల ఆరో గ్యానికి అనుగుణంగా సూపర్స్పెషాలీటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలనే డిమాండ్ను వ్యక్తపరిచినట్లు వివరించారు. పర్మి నెంట్ కార్మికుల మాదిరిగానే కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం, బోనస్ ఇవ్వాలని, కార్మికుడితో పాటు ఇంట్లో వారందరికీ వైద్య సదుపాయాల్ని అందించాలని సూచించినట్లు వెల్లడించారు. సింగరేణితో పాటు కోలిండియాలో కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తూ కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి, శాఖ కార్యదర్శుల దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకుపోయినట్లు చెప్పారు. ఇటీవల జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో కార్మికుల సమస్యలపై మాట్లాడినట్లు తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ కార్యదర్శి పి. మాధవ నాయక్, రిటైర్మెంట్ ఎంప్లాయిస్ జాతీయ అధ్యక్షుడు పులి రాజిరెడ్డి , ప్రధాన కార్యదర్శి మంద రమాకాంత్, బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ సారంగపాణి, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వెలబోయిన సుజంధర్, బాంచి కార్యదర్శి రేణికుంట్ల మల్లేష్, సెంట్రల్ కమిటీ మెంబర్ పాన్రాల మల్లేష్, బ్రాంచి కోశాధికారి రఘుపతి రెడ్డి , బ్రాంచ్ నాయకులు బత్తుల స్వామి , చిట్యాల ప్రవీణ్ , తాండ్ర మొగిలి, కడారి శంకర్, బోయిని వెంకటస్వామి, కేటీకే 1 ఫిట్ సెక్రటరీ శ్రీరాములు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ భాస్కర్ , కేటికె 5 పిట్ సెక్రటరీ రాజు, కేటీకే 6 ఫిట్ సెక్రటరీ పునీత్ రావు, ఓసి 2 ఫిట్ సెక్రటరీ నాగుల రాజన్న, రాజు , డి నారాయణ , రిటైర్మెంట్ కార్మికులు పిల్లి సదానందం, రఘుపతి రెడ్డి , రాజన్న , యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.






## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

*భూపాలపల్లి, మార్చి 09, ప్రభాతవార్త*



పద్మశాలి పరపతి సంఘం కృష్ణ కాలనీ అధ్యక్షులు భాగవతం బిక్షపతి గారి సతీమణి సరస్వతి ఇటీవల మరణించారు. వారి దశదిన కర్మ రోజున కృష్ణ కాలనీ పరపతి సంఘం తరఫున రు. 30,000 అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగం ప్రధాన కార్యదర్శి పేరాల రవి కోశాధికారి కుసుమ కృష్ణమోహన్, పాసికంటి శ్రీనివాసు, మోర శంకరమూర్తి, చెన్నూరి శేఖర్, పల్నాటి రవీందర్, గడ్డం సురేష్, కుసుమ చంద్రశేఖర్, బొద్దుల శంకరయ్య, వడ్లకొండ మధునయ్య, తౌటమ్ అశోక్, భీమనపెల్లి రమేష్, అడ్డగట్ల శ్రీధర్, అందె మురళి, అందే కరుణాకర్, కటకం శ్రీనివాసు, తౌటమ్ ప్రభాకర్, తౌటం వెంకటేశ్వర్లు, బాసని వెంకటేశ్వర్లు, కందగట్ల రాజు, కొండబత్తుల మార్కండేయ, బూర రమేష్, వలస వెంకటేశ్వర్లు, శ్రీరామ్ తిరుపతి, ముడతనపల్లి సంతోష్ కుమార్, గుండేటి శ్రీనివాస్, భీమనాధుని బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**చెల్పూర్ లో మీసేవ కేంద్రం ప్రారంభం**

**కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

*గణపురం మార్చి 9 ప్రభాతవార్త*



పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో మీసేవ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 64 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు రూ.64,7,424 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి కృషిచేస్తుందని, అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ సమన్యాయం చేస్తుందన్నారు. తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ పిఎసిఎస్ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ కావటి రజిత రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

*గణపురం మార్చి 09 ప్రభాతవార్త*



నూతన వధూవరులను శనివారం బిఆర్ ఎస్ నాయకులు ఆశీర్వదించారు. ములుగు డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో గణపురం మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులైన రాజేశ్వర్ గౌడ్ రచనలను పరకాల లలిత కన్వెన్షన్ హాల్ జరిగిన పరకాల సన్నీ గౌడ్ సోదరి వివాహ వేడుకకు హాజరై నూతన వధువరులైన శ్రీనిక అఖిల్ లను!!.. ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, నాయకులుఐలోని రాంచంద్రారెడ్డి,మంద అశోక్ రెడ్డి, గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్,అభి గౌడ్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఘటనోద్యమాలతో ముందుకు తీసుకెళ్తాం

**-నందగిరి వెంకటేశ్వర్లు**



బయ్యారం,మార్చి 9,ప్రభాతవార్త: ప్రతిఘటనోద్యమాలతో విప్లవాన్ని ముందుకు తీసుకపోదామని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని వెంకట్రాంపురం గ్రామంలో మురళి అధ్యక్షతన దొరన్న స్మారక భవన్‌లో జరిగిన రాయల సుభాష్‌చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభలో వారు పాల్గొని మాట్లాడుతూ రవన్న విద్యార్థి దశలోనే విప్లవ రాజకీయాలను పునికిపుచ్చుకొని కామ్రేడ్ చారు ముజుందార్ రాజకీయాలతో ప్రభావితమై పార్టీలో పనిచేస్తూ కొత్తనాయకత్వాన్ని అందించారాన్నరు. రవన్న గోదావరి లోయ గిరిజన రైతాంగ పోరాటానికి సారథ్యం వహించాడని గుర్తుచేశాడు. 2016నుండి తుదిశ్వాస విడిచే వరకు 47సంవత్సరాలు కఠోర రహస్య జీవితాన్ని గడిపారన్నారు. సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పార్టీలో ప్రజాయుద్ధ పందా మార్గంలో ప్రతిఘటన పోరాటాలు నిర్మించడమే కామ్రేడ్ రవన్నకు నిజమైన నివాళులు అర్పించిన వారు అవుతామన్నారు. మార్చి 11న ఖమ్మంలో జరిగే ర్యాలీ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో నందగిరి సత్యం, బొల్లం సోమక్క, తూముల నర్సింహరావు, వల్లాల బిక్షం, అజ్మీర తేజ, కొండ సాయమ్మ, బచ్చలి రత్నం, లక్కం చంద్రారావు, కొక్కు లక్ష్మి, నాగిరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బయ్యారం,మార్చి 9,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1972-73లో పదొవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు తమకు విద్యాబుద్దులు నేర్పిన నాటి గురువులు తిరుమల వెంకటరెడ్డి, పోటు నారాయణరావు, మోహనాచారిలను ఆహ్వానించి వారి ఆశీర్వదం తీసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని సంతోషంగా గడిపారు. ఈ మేరకు గురువులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం యువత పాటుపడాలని, జీవితంలో ఏస్థాయిలో ఉన్నా కన్నతల్లిదండ్రులను, చదువు నేర్పిన గురువులను మర్చిపోవద్దన్నారు. ఎంఈవో దేవెంద్రచారి ఉపాద్యాయులను సత్కరించారు. పూర్వవిద్యార్థులు పట్టాబిరామయ్య, సాంబశివరావు, ప్రసాదరావు, ఉమామహేశ్వరరావు, ఎన్.సాంబశివరావు, చంద్రశేఖర్, సుధారాణి, సరోజిని, అమృత, రాంబాబు, వెంకటేశ్వర్లు, నరోత్తమరెడ్డి, రామారావు, బాబురావు, వెంకటేశ్వర్లు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**-మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సట్ల రాజ్‌కుమార్**

మరిపెడ,మార్చి 9,ప్రభాతవార్త:



మరిపెడ సర్కిల్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం సర్కిల్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు అక్రమంగా ఎవరు కూడా ఇసుక రవాణా చేయెద్దన్నారు. కేవలం ఇందిరమ్మ ఇళ్లకు మాత్రమే ఉచితంగా ఇసుక రవాణా చేయడం జరుగుతుందన్నారు. మీ ప్రాంతాల్లో ఎవరైనా అక్రమంగా ఇసుక, బెల్లం, గంజాయి, రేషన్ బియ్యం లాంటి అక్రమ వ్యాపారాలకు పాల్పడితే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అదేవిధంగా నేటి కాలంలో సైబర్ నేరగాళ్లు అధికమవుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వారి వెంట ఎస్సైలు బోలగాని సతీష్, సంతోష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అక్రమ బెల్లం పట్టివేత

మరిపెడ,మార్చి 9,ప్రభాతవార్త:



మండలంలోని వెంకంపాడు శివారు రేక్యతండాలో ఆదివారం బానోత్ ఠాగుర్ కిరణ షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన ఒక క్వింటా నల్లబెల్లం, 10కేజిల పటికను స్వాదీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బొలగాని సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చిన్నవయసులో గుడుంబాకు బానిసై తమ జీవితాలను అర్ధాంతరంగా ముగించుకోవద్దన్నారు. మీ ప్రాంతాల్లో ఎవరైనా అక్రమంగా నాటు సారాయి తయారుచేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టిపెట్టి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కురవిలో దొంగల బిభత్సం

కురవి,మార్చి 9,ప్రభాతవార్త:



మండలకేంద్రంలోని మరిపెడ రోడ్‌లో ప్రధాన రహదారిపై ఉన్న వివిఎస్‌బి బెంగుళూరు అయ్యంగార్ బేకరి, మధు బేకరిలో గుర్తుతెలియని దుండగులు షెట్టర్‌లను పైకిలేపి దొంగతనానికి పాల్పడ్డారు. వివిఎస్‌బి బేకరిలో రూ.50వేలు అపహరించారు. అదేవిధంగా కురవిలోని మోక్షసాయి కిరణంలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గండ సతీష్ తెలిపారు.

## ఉర్దు ఘర్ షాదిఖాన అభివృద్ధి కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ టౌన్,మార్చి 9,ప్రభాతవార్త:

మున్సిపాలిటి కేంద్రంలోని కంకరబోర్డ్‌లో ఉర్దు ఘర్ షాదిఖాన అభివృద్ధి కమిటీని జిల్లా ముస్లిం మతపెద్దల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా మహ్మద్ ఇక్బాల్, షేక్ అసిఫ్ అలీ, మహ్మద్ ఫజల్, మహ్మద్ అఫ్జల్, మహ్మద్ యాకుబ్‌పాషా, జాకీర్, ఇస్మాయిల్, సయ్యద్, హుస్సేన్, ఫయాజ్, అబ్దుల్ నయీం, హుస్సేన్, పాషి, అమీర్‌ఖాన్ ఫయాజుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త



## మహిళ హక్కుల రక్షణకై పోరాడాలి

**-గుగులోతు కిషన్‌నాయక్**

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి 9,ప్రభాతవార్త:



మహిళల హక్కుల రక్షణ కోసం పోరాడాలని గిరిజన సామాజిక చైతన్యవేదిక వ్యవస్థాపక అద్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సమన్వయ కర్త భూక్య స్రవంతి, కుసుమ వసంతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గుగులోతు కిషన్‌నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగంలో మహిళలకు ప్రత్యేక చట్టాలు, పథకాలు ఉన్నా అవి క్షేత్రస్థాయిలో అమలుకావడంలేదన్నారు. మహిళలు విద్యాపరంగా ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. అసమానతలు లేని సమాజం కోసం పోరాటంలో ముందుకు సాగాలన్నారు. మహిళలకు పురుషులతో సమాన గౌరవంకై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలకు, బాలికలు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గుండు సులోచన, బానోత్ పున్నమి, ప్రత్యూషా, జ్యోతి, భారతి, సావిత్రి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ టౌన్,మార్చి 9,ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కంకరబోడ్ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ మహిళా సాధికారత సాదించాలంటే మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. తమకు ఎదురయ్యే సమస్యలను నిర్భయంగా ఎదుర్కొని సమాజంలో తమవంతు పాత్రపోషించాలని సూచించారు. అనంతరం మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్య రామోజినాయక్, కాపరబోయిన సుజాత, శ్రీదేవి, పాఠశాల ప్రధానోపాద్యాయులు కోట్య, గీత, ఉమ, శ్యామలదేవి, కౌసల్య, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణి చేయనున్న ఎమ్మెల్యే కోరంకనకయ్య

గార్ల, మార్చి9 ప్రభాతవార్త:

మండలంలో కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ అర్హులైన లబ్ధిదారులకు సోమవారం మద్యాహ్నం 3గంటలకు ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిధిగా పాల్గొని పంపిణి చేయనున్నారని కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు ఆదివారం ఒక ప్రకటనలో పెర్కోన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అర్హులైన లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదిముముభారక్ చెక్కులను పంపిణి చేయనున్నారని, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టి శ్రేయోభిలాషులు విధిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కొడవటంచ బ్రహ్మోత్సవాలు షురూ

**శేష వాహనంపై ఊరేగిన లక్ష్మి నరసింహుడు**

**మారుమోగిన గోవింద నామస్మరణ**

**స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన భక్తులు**

*రేగొండ, మార్చి 9 ప్రభాతవార్త :*

భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ కొడవటంచ లక్ష్మీ ్మనరసింహస్వామి బ్రహ్మోత్స వాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు స్వామివారికి ఆలయ అర్చకులు స్వస్తి వాచకం, అంకుర ఆరోహణం, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారిని సూర్య వాహన సేవపై ఊరేగించారు. సాయంత్రం స్వామివారి ఉత్స వ విగ్రహాలను శేష వాహనంపై ఆలయ మాడవీధుల్లో ప్రత్యేక మేళా తాళాలు, డబ్బు చప్పులతో పూజారుల మంత్రోచ్ఛరణల నడుమ ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ ఆవరణం మారుమ్రోగింది. ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, ఆలయ కార్య నిర్వహణ అధికారి మహేష్ లు స్వామి వారి



కార్యక్రమాలను దగ్గరుండి నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బుచ్చమాచార్యులు అర్చకులు శ్రీనాథచార్యులు లక్ష్మీ ్మ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్స వాలు ప్రారంభం కావడం, ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మూల ఓంకార్, మల్లబోయిన శ్రీధర్, మాజీ సర్పంచ్ పబ్బ శ్రీనివాస్, గ్రామస్తులు వెంగళ శ్రీనివాస్, పబ్బ ఓదేలు, పబ్బ సమ్మయ్య, ఆలయ సిబ్బంది కొముర్రాజు రవి, గోరంటాల శ్రావణ్, సోన్నాయిల సుధాకర్, కోడెపాక రాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అర్చకుడికి ఇంటిని బహుమానంగా అందించిన సీతంపేటవాసి ఊరుకొండ

*గార్ల, మార్చి9 ప్రభాతవార్త:*

మండల పరిధి సీతంపేట గ్రామవాసి శ్రీకోదండరాముడి భక్తుడు ఊరుకొండ శ్రీనివాస్ ఆలయ అర్చకుడు తిరునగిరి యాదగిరి స్వామికి ఇంటిని నిర్మించి బహుమానంగా అందజేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సీతంపేట గ్రామానికి చెందిన ఊరుగొండ శ్రీనివాస్ వ్యాపార పనుల రిత్య వైజాగ్‌లో ఉంటు పుట్టిన ఊరుమీద ఉన్న మమకారంతో గ్రామ అభివృద్దిలో భాగంగా శ్రీసీతారామా అలయ అభివృద్దిలో ఉడుతా భక్తితో తనవంతు సహకారం అందించడమే కాక శ్రీసీతారాముల ఆలయంలో నిత్యపూజలు చేస్తున్న యాదగిరి స్వామికి సుమారు 20లక్షల వ్యయంతో మూడు నెలల వ్యవధిలో ఇంటిని నిర్మించి ఆదివారం



ప్రారంభించి అర్చకుల దంపతులతో గృహప్రవేశం జరిపించారని తెలిపారు. అనంతరం గ్రామంలో మహాఅన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామస్తులకు అన్నదానం చేశారు. రక్తసంబంధం ఉన్న సొంత అన్నదమ్ముల అభివృద్ధికి మాట సహకారం, ఆర్థిక సహకారం చేయలేని ఈరోజుల్లో గ్రామంలోని ఆలయ అభివృద్దిలో తనవంతు ఆర్థిక సహకారం అందించడమే కాక ఆలయఅర్చకుడికి ఇంటిని నిర్మించి ఇవ్వడంపై పుట్టిన గ్రామంపై ఎంత మమకారం ఉందో అర్థం అవుతుందని గ్రామంలోని పెద్దలు, గ్రామస్తులు తమసంతోషాన్ని వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఆర్థికంగా అభివృద్దిని సాధించిన ప్రతి ఒక్కరు తమ గ్రామం కోసం దృష్టి సారిస్తే ప్రతి గ్రామం అభ్యున్నతిని సాధిస్తుందని గ్రామస్తులు అనుకుంటున్నారు.

## ఎమ్మెల్యేకు కళ్యాణ వేడుకల ఆహ్వానపత్రిక అందజేత

*చెన్నారావుపేట, మార్చి 9, ప్రభాతవార్త*

మండలంలోని కోనాపురం గ్రామస్తులు లక్ష్మినర్సి ంహస్వామికి సంబంధించిన కళ్యాణ వేడుకల ఆహ్వాన పత్రికను ఆదివారం నర్స ంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి అందజేశారు. కోనాపురం గ్రామంలో ఉన్నటువంటి గుట్టపై ఈ నెల 10న శ్రీలక్ష్మినర్సి ంహస్వామి కళ్యాణ వేడుకలు ఎంతో అంగరంగ వైభవంగా జరుగున్నాయి. ఈ మేరకు ఆలయ కమిటి బాధ్యులు, గ్రామ పెద్దలు ఇందుకు సంబందించిన ఆహ్మాన పత్రికను ఎమ్మెల్యే మాధవరెడ్డికి అందించారు. వేడుకలకు తప్పకుండ రావాలని ఆలయ అభివృద్ధి కోసం సహకారం అందించాలని వారు వేడుకున్నారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ మండల నర్సి ంహరాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు కల్లెపు రాజశేఖర్‌గౌడ్, ఆలయ అర్చకుడు శివకృష్ణమాచార్యులు తదితరులు ఉన్నారు.

**-ఆలయానికి మైక్ సెట్ బహూకరణ....**

గ్రామంలోని ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగానే గ్రామానికి చెందిన దొంతి రామ్‌రెడ్డి జ్ఞాపకార్ధం అతని మనుమలు పొదిల రాహుల్‌రెడ్డి, జీవన్‌రెడ్డిలు ఆలయానికి మైక్‌సెట్‌ను అందించారు. అలాగే లక్ష్మినర్సి ంహస్వామి అభిషేకం నిమిత్తం గ్రామానికి చెందిన ఎడ్ల కవిత-బక్కారెడ్డి దంపతులు రూ.10116లు అందించారు.

## మదన్‌కుమార్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**-బబ్బి కుటుంబాన్ని ఆదుకుంటా ఎమ్మెల్యే దొంతి**

*నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త*

పట్టణంలోని 21వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు కొంకీస మదన్‌కుమార్‌గౌడ్(బబ్బి) గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా నర్స ంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి కుటుంబాన్ని



పరామర్శించి మదన్‌కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మదన్ కుమార్ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటామని మదన్‌కుమార్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆయన పిల్లలను దగ్గరకు తీసుకొని ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## చికిత్స పొందుతూ గీతా కార్మికుడు మృతి

*నెల్లికుదురు, మార్చి 09*



మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన గీతా కార్మికుడు రావుల రవీందర్ గౌడ్ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు కథనం ప్రకారం ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన రావుల రవీందర్ గౌడ్ (57) ఫిబ్రవరి 28న రోజువారి గానే గీతావృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు క్రిందికి జారి పడడంతో తలకు తీవ్రమైన గాయాలు కాగా స్థానికులు హుటాహుటిన వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా వారు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని కార్పొరేట్ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో ఆదివారం మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడి కుమారుడు రావుల సంపత్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడికి భార్య స్వరూప, కుమార్తె స్వప్న, కుమారుడు సంపత్ ఉన్నారు. కాగా మృతదేహాన్ని స్థానిక తాజామాజీ సర్పంచ్ బొమ్మర అశోక్ గౌడ్, మాజీ ఎంపిటీసీ బత్తిని అనిల్ గౌడ్,లు మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు పరామర్శించిన వారిలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ పొనుగోటి రామారావు, మాజీ సర్పంచులు బొమ్మెర ఎల్ల గౌడ్, బండారి మల్లయ్య, గౌడ సంఘం అధ్యక్షులు పల్లె వెంకట్రా ములు గౌడ్, ఉపాధ్యక్షులు ముంజాల వెంకట్రా ములు కార్యదర్శి గొల్లపల్లి సురేష్ గౌడ్, తదితరులున్నారు.

## నేడు అంగడి వేలం

*ప్రభాతవార్త నరసింహుల పేట*

మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే వారసంత నేడు 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్మించినట్లు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేలంపాటలో పాల్గొన్నవారు 50వేల డిపాజిట్ చెల్లించి వేలంపాటలు పాల్గొన్నారు ఆయన తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*చిన్నగూడూరు,మార్చి 9,ప్రభాతవార్త:*



మండలంలోని గుండంరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో 2003-04సంవత్స రానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా నాటి గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు చదువుకున్న పాఠశాలకు ప్రొజెక్టర్‌ను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## సాగునీటి కోసం రెండు గ్రామాల మధ్య ఘర్షణ

*చిన్నగూడూరు,మార్చి 9,ప్రభాతవార్త:*

మండలంలోని విస్సంపల్లి గ్రామం ప్రధాన కెనాల్ కాలువ నుండి విస్స ంపల్లికి వచ్చే కెనాల్ కాల్వకు పెద్దపెద్ద బండరాళ్లు అడ్డుపెట్టి నీరు రాకుండా చేశారని ఇటు విస్స ంపల్లి, తుమ్మల చెరువుతండాలకు అటు బాల్యతండా, లక్ష్మాతండాలకు మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఎమ్మెల్యే చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

# అధికారులే అమ్మానాన్నయ్యారుఅంగరంగ వైభవంగా అనాథ యువతి వివాహం

## కరీంనగర్ కళాభారతిలో పెళ్లి జరిపించిన కలెక్టర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

అదొక వైభవోపేతంగా జరిగిన ఘట్టం.. సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన వివాహ వేడుక.. ఈ వేడుకకు కరీంనగర్ లోని కళాభారతి ఆడిటోరియం వేదిక అయింది. ఈ పెండ్లికి పెద్దలుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పెద్దలుగా వ్యవహరించారు. ఈ వివాహ వేడుకకు ఒక ప్రత్యేకత ఉంది. అదేంటంటే.. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల సధనంలో పెరిగిన ఓ అనాథ యువతికి ఆదివారం కరీంనగర్ కళాభారతిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు. ఆ యువతికి తల్లిదండ్రులు లేరు. అనాథ అయినా ఎలాంటి లోటు రాకుండా అధికారులే అమ్మానాన్న అయ్యారు. తల్లిదండ్రుల బాధ్యతలు నిర్వర్తించారు జిల్లా కలెక్టర్. ఆమెకు కలెక్టర్, ఎమ్మెల్యే సత్యనారాయణ, అధికారులందరూ పెద్దదిక్కుగా నిలిచారు. ఏ యువతికి కూడా జరగని విధంగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపించి కరీంనగర్ జిల్లాలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అనాథలకు మేము తోడుగా నిలుస్తామనే భరోసాను కల్పించారు. అనాథలు ఎవరు కూడా ఎవరూ లేరనే బాధ పెట్టుకోవద్దని నిరూపించారు. వివరాల్లోకి వెళితే తల్లిదండ్రులు లేకపోవడంతో 2017లో పూజ (మోనిక)ను కరీంనగర్ బాలసదనంలో చేర్పించారు. అక్కడ అధికారులు ఆమెకు చదువు చెప్పించడంతోపాటు ఆలనాపాలన చూశారు. ఇంటర్ తర్వాత ఎంపీహెచ్ డబ్ల్యూ కోర్సు చేసి ఇంటర్న్‌షిప్ చేస్తుండగా పెద్దపెల్లి జిల్లా మంథనికి చెందిన సాయి తేజతో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఈ విషయం యువతి అధికారులకు చెప్పడంతో .. యువకుడితో మాట్లాడగా పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. కుటుంబసభ్యులు అంగీకరించడంతో మహిళ, శిశు సంక్షేమశాఖ అధికారులు పెళ్లి నిశ్చయించారు.అధికారులే పెళ్లి పెద్దలుగా మారి అన్ని పనులు చేశారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ పెళ్లికి వచ్చే అతిథులకు భోజనం ఏర్పాటు చేసి పెద్ద మనసు చాటుకున్నారు.కలెక్టర్ పమేలా సత్పతి దంపతులను ఆశీర్వదించి.. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తాను స్వయంగా రాసిన లెటర్ ను వధూవరులకు అందించారు. అదేవిధంగా మోనిక వివాహానికి జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి, జిల్లా యంత్రాంగం, మహిళా సంక్షేమ శాఖ అధికారులు, ఎన్జీవో నాయకులు వివిధ శాఖల అధికారులు అందరూ సహాయం అందించారు. అందరూ కలిసి మోనిక వివాహాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. కరీంనగర్ జిల్లాలోనే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. అనాథలకు మేమున్నామనే భరోసా కల్పించారు అధికారులు. .

**.వివాహం చేయడం ఆనందంగా ఉంది:..**

కలెక్టర్ పమేలా సత్పతిఅనాథ యువతి మోనికకు జిల్లా యంత్రాంగం తరఫున తన ఆధ్వర్యంలో వివాహం జరిపించడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మోనికకు ముగ్గురు చెల్లెలు ఉన్నారని, వాళ్లకు అమ్మ నాన్న లేరని కలెక్టర్ తెలిపారు. మోనిక నర్సింగ్ వరకు చదివి ప్రయోజకురాలుగా మారిందని, ఆమెను మరింత ఉన్నత చదువులు చదివించాలని సాయి తేజ, వారి కుటుంబ సభ్యులకు రిక్వెస్ట్ చేశామని తెలిపారు. మోనిక చెల్లెలు కూడా బాగా చదివించాలని కోరామని పేర్కొన్నారు. వారు కూడా తమ రిక్వెస్ట్ కు సానుకూలంగా స్పందించారని తెలిపారు. మోనిక చెల్లెలను బాగా చదివించాలని మోనికకు సాయి తేజకు చెప్పామన్నారు. వివాహ వేడుకకు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సైతం పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందించారని పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం తరఫున అధికారులు టిఎన్జీవోలు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సాయం అందించారన్నారు. అనాథలు ఎవరూ బాధపడవద్దని వారికి అండగా ప్రభుత్వం ఉంటుందని, ఆపదలో ఉన్న మనిషికి మనిషిగా ప్రేమతో సహాయం చేయడం గొప్పతనం అన్నారు. మోనిక కుటుంబానికి సైతం నిరంతరం ఉండగా ఉంటామని, అనాధలకు దారి చూపిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.అందుకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు.

**అనాథలకు పెద్దన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి:**

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అనాతలకు పెద్దన్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, అనాథలు ఎవరు లేరని బెంగ పెట్టుకోవద్దని, ప్రభుత్వం నిరంతరం తోడుగా ఉంటుందని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక అనాథ యువతికి వివాహం ప్రభుత్వా నిధులు, దాతల సహకారంతో జరిపించడం అభినందనీయమని తెలిపారు. జిల్లా కలెక్టర్ అనాధలకు అండగా నిలుస్తాననే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్నారని చెప్పారు. అనాథలు ఎవరు ఎలాంటి బెంగ పెట్టుకోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల సంక్షేమ ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. నిన్ననే మహిళా దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి మహిళల సంక్షేమానికి అనేక ప్రణాళికలు పాలసీల రూపొందించాలని ఎమ్మెల్యే గుర్తు చేశారు.వివాహానికిసహకరించిన వారందరికీ కృతజ్ఞతలు:జిల్లా సంక్షేమ అధికారి సబిత..ఏ ఆడపిల్లకు జరగని విధంగా మోనిక వివాహం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి సబిత అన్నారు. జిల్లా కలెక్టర్ దగ్గరుండి తల్లితండ్రుల బాధ్యతను నెరవేర్చరని తెలిపారు. వివాహ వేడుకకు జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, టీఎన్జీవో ప్రతినిధులు, గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, డాక్టర్లు వివిధ శాఖల అధికారులు, అనేకమంది ఆర్థిక సాయం అందించారన్నారు. అందరికీ జరిపించినట్లు సంప్రదాయపద్ధంగా హాల్దీ ఫంక్షన్, మెహందీ ఫంక్షన్, కళ్యాణము అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు. మోనికకు తల్లిదండ్రులు అందించిన విధంగానే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందరం కలిసి వస్తువులు అందించామని చెప్పారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కళ్యాణానికి వచ్చిన అతిథులకు భోజన ఏర్పాట్లు చేశారని తెలిపారు. తమ శాఖ ఆధ్వర్యంలో మోనిక వివాహం జరిపించడం ఆనందంగా ఉందని జిల్లా సంక్షేమ అధికారి సబిత అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డీసీపీఓ పర్వీన్,స్టేట్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు శోభారాణి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, సిడిపివోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.






## గాదె రాజు గుడి నిర్మాణం ప్రారంభం

గంగారం, మార్చి 9, ప్రభాతవా

గ్తంగారం మండలం కామారం గ్రామంలో కల్తీ వంశీయుల ఇలవేల్పు గాదేరాజు గుడి నిర్మాణ పనులనుములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కుంజ కుసుమాంజలి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కుంజ కుసుమాంజలి మాట్లాడుతూ ఆదివాసీ మూలాలైన



మన ఇంటి ఇలవేల్పు మన ఆచార వ్యవహారాలను అందరూ కలిసికట్టుగా నిర్వహించుకోవాలని అలాగే మన గొట్టు గోత్రాలు మన భవిష్యత్ తరాలకు చెప్పాలని మన పూర్వీకుల ఆచార వ్యవహారాలు సక్రమంగా నిర్వహించాలని ఆమె అన్నారు. ఈ సందర్భంగా త్వరలోనే మెయిన్ రోడ్ నుంచి గుడి వరకు సిసి రోడ్డు మంజూరు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మడగూడ గ్రామపంచాయతీలోని అల్లూరి సీతారామరాజు యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించారు ముందుగా క్రికెట్ ప్లేయర్లకు డ్రెస్సులు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, మాజి జెడ్పిటిసి ఈసం రమా సురేష్. మండల పార్టీ యువజన అధ్యక్షులు మూడీగా విజయ్ కుమార్. కొత్తగూడ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, కొత్తగూడ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన పల్లి గింజ

### చికిత్స పొందుతూ చిన్నారి మృతి

గూడూరు, మార్చి 9, ప్రభాతవార్త

వేరు శనగగింజ పలుకులు గొంతులో ఇరుక్కొని పొలమారి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయిన విశాద సంఘటన మండలంలోని నాయకపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన గుండెల వీరన్న కుమారుడు యేడాదిన్నర బాబు గుండెల అక్షయ్ ఈనెల సాయంత్రం ఇంటి వద్ద పల్లి గింజలు తింటుండగా పొలమారి అది ఊపిరితిత్తుల్లోకి చేరి ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందిగా మారింది. దీంతో తల్లిదండ్రులు ఆ చిన్నారిని వెంటనే వరంగల్ ఎంజిఎంకు చికిత్సకై తరలించారు. అక్కడ బాలుడు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడని ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. చిన్నారి మృతి సంఘటన నాయకపల్లి వాసులను కలచివేసింది.

## రెనే హాస్పిటల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

### ముఖ్య అతిథిగా సినీ నటి లహరి షారి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కరీంనగర్ రెనే హాస్పిటల్ ఘనంగా ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిగ్ బాస్ 5 కంటెస్టెంట్ సినీనటి ఎంటర్ప్యూనర్, సోషల్ యాక్టివిస్ట్, లహరి షారి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొనే సమస్యల పట్ల సరైన అవగాహన కలిగి ఉండి దృఢమైన ఆలోచన విధానంతో వాటిని ఎదుర్కోవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యను సానుకూల దృక్పథంతో పరిష్కరించే దిశగా ప్రతి మహిళ ఆలోచన చేయాలని ప్రతి చిన్న విషయానికి కృంగిపోకుండా నేను మహిళను నాతో ఏమీ కాదు అన్న ఆత్మ న్యూనతా భావాన్ని విడిచిపెట్టి మహిళా అంటే పురుషుని కంటే ఎందులోనూ తక్కువ కాదు అన్న ధైర్యంతో ముందుకు వెళ్లాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో రజనీ సంతాన సాఫల్య కేంద్రం చైర్మన్,రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.బంగారి రజిని ప్రియదర్శిని మాట్లాడుతూ నేటి సమాజంలో స్త్రీలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని తెలిపారు. ఆరోగ్యపరంగా కూడా స్త్రీలు పురుషుల కంటే ఎంతో మెరుగని కాబట్టి వారు ఎదుర్కొనే సమస్యలకు దీటుగా సమాధానం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. రెనే వైద్య సంస్థల అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ మా సంస్థలో పనిచేసే ఉద్యోగుల్లో సింహభాగం మహిళలే ఉన్నారని వైద్య రంగంలో రోగుల సేవలో స్త్రీల పాత్ర ఎంతో ప్రత్యేకమని అన్నారు. ఈరోజు వైద్యరంగంలో వైద్య విద్యార్థుల్లో చాలావరకు స్త్రీలే ముందున్నారని అన్నారు. వైద్యరంగం అంటేనే నర్సింగ్ అని నర్సింగ్ విభాగం అనేది మహిళలు లేకుండా ఊహించడం అనేది అసాధ్యమని వారు అన్నారు రోగుల సేవలలో స్త్రీల పాత్ర తల్లి లాంటిదని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్లో వివిధ విభాగాలలో సేవలందిస్తున్న మహిళ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ మహిళ దినోత్సవం లో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర చారి, డీన్ సీనియర్ అనస్థీషియా వైద్య నిపుణులు డాక్టర్ మునిష్, డా. కృష్ణారెడ్డి డా.లతీష్ రెడ్డి, గుండె వైద్య నిపుణులు డాక్టర్ దినకర్ తాటిమట్ల, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ నిఖిల్ లక్ష్మణ్, నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, బయో మెడికల్ ఇంజనీర్ రతన్, హాస్పిటల్ మేనేజర్ ప్రఫుల్, నర్సింగ్ సూపరింటెండెంట్ సంప్రీతి, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు



# ఎల్ఆర్ఎస్‌పై అవగాహన

**- ఈనెల 31లోగా దరఖాస్తుకు రుసుము చెల్లించిన వారికే రాయితీ**

**-దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఆదివారం గూగుల్ మీట్ ద్వారా ఆదేశించిన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఎల్ఆర్ఎస్‌పై ఆర్డీఓలు, జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్‌లు, మున్సిపల్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలతో గూగుల్ మీట్ నిర్వహించి ఎల్.ఆర్.ఎస్.పై అవగాహన పరిచారు. మున్సిపల్ వార్డులలో గ్రామపంచాయతీలలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన పరచాలని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గూగుల్ మీట్ ద్వారా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ప్రతిదరఖాస్తు దారుకు కాల్‌చేసి ఎల్.ఆర్.ఎస్.కు దరఖాస్తు చేసుకోవాలని చెప్పాలన్నారు. మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తుకు రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం ప్రకటించిన 25శాతం రాయితీ వర్తిస్తుందని తెలియపరచాలన్నారు. మండల కార్యాలయ అధికారులు సమావేశం ఏర్పాటు చేసుకొని సిబ్బందికి అవగాహన పరచాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ 2020లో 10వేలు చెల్లించిన వారితో పాటు, గతంలో లే అవుట్ చేసి 10శాతం ప్లాట్లు విక్రయించుకొగా మిగతా 90శాతం ప్లాట్లకు మార్చి 31లోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే ప్రభుత్వం ప్రకటించిన 25శాతం రాయితీ వర్తిస్తుందని తెలియజేయాలని చెప్పారు. మిగిలిన వారు కూడా దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని, ప్రతి ఒక్కఅధికారి భాద్యతగా తీసుకోవాలన్నారు. అందుకు కావల్సిన సిబ్బందిని నియమించుకొవాలన్నారు. రుసుము చెల్లించిన దరఖాస్తును మున్సిపల్ వార్డ్‌సభ్యులు, పంచాయతీ సెక్రెటరీలు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటారని తెలిపారు. కలెక్టరేట్‌లో మండల కార్యాలయాల్లో, జనగామ, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీల్లో ఎల్.ఆర్.ఎస్. సమాచారాన్ని ప్రచారం చేపట్టాలని, గ్రామపంచాయతీలలో ఫ్లెక్సీలు ముద్రించి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. వైడ్ పబ్లిసిటీ ఇవ్వాలన్నారు. ఎల్ఆం.ఎస్ పై ట్రాక్టర్‌లకు మైక్ ఏర్పాటు చేసి ఆడియో రికార్డింగ్ చేయించి విస్తృత ప్రచారం చేయించాలన్నారు. మున్సిపాలిటీలో బోర్డ్స్ ఏర్పాటు చేయించాలని, ఫ్లెక్సీ పెట్టాలని, ఎల్ఆర్ఎస్‌పై సభలు సమావేశాలు పెట్టి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ గూగుల్ మీట్‌లో ఆర్డీఓలు వెంకన్న, గోపిరామ్, జిల్లా పంచాయతీ అధికారిణి స్వరూప, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా పట్టణ, గ్రామీణ ప్రణాళిక శాఖ అధికారి వీరస్వామి, ఎంపిడివోలు, తహసీల్దార్ లు, పంచాయతీ సెక్రెటరీ లు పాల్గొన్నారు.

## టీజీ ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 9 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీలో ఆదివారం తెలంగాణ ఎడ్‌సెట్ 2025 (టీజి ఎడ్‌సెట్ )నోటిఫికేషన్ ను కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి, టీజీ ఎడ్‌సెట్ కన్వీనర్ ఆచార్య బి.వెంకట్రాంరెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం కలిసి విడుదల చేశారు. మార్చి 12 నుంచి అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చుని. జూన్ ఒకటవ తేదీన కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆధారంగా పరీక్ష నిర్వహిస్తామని, మిగతా వివరాలు ఎడ్‌సెట్ వెబ్సైట్లో చూడగలరని కన్వీనర్ ఆచార్య బి.వెంకట్రాం రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండల్ సభ్యులు ఆచార్య సురేష్ లాల్, సోషల్ సైన్స్ డీన్ ఆచార్య మనోహర్, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఆచార్య రామ్నానాథ్ కిషన్, ఆచార్య వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 9 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సెనేట్ హాలులో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వక్తలుగా విజయదేవి వసుదాదేవి డాక్టర్ శ్రేయ హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. రాధికారెడ్డి, సుమలత, ప్రసన్నారాణి, వాణి, వందన, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, శ్రీలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## రాజనీతి శాస్త్ర విభాగంలో సెమినార్ హాల్ నిర్మాణం ఆదర్శం

**- కేయూ విసి ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి**

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 9 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగంలో పూర్వ విద్యార్థులు స్వంత నిధులతో ఏర్పాటు చేసిన అల్యూమిని సెమినార్ హాల్‌ను ఆదివారం వీసీ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి రాజనీతి శాస్త్ర విభాగపు అధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ అధ్యక్షత వహించగా వీసీ ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ ఈ విభాగంలో టీచర్స్, స్కాలర్స్, స్టూడెంట్స్, పూర్వ విద్యార్థులందరూ స్వయంగా గతంలో ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని ఆ సమావేశంలో నిర్ణయాలు తీసుకొని స్వయంగా ప్రభుత్వము నుండి ఎలాంటి సహకారం లేకుండా స్వంత నిధులతో సెమినార్ హాల్‌ను నిర్మించడం కాకతీయ యూనివర్సిటీకి ఈ విభాగం ఆదర్శమని, ఈ విభాగంలో ఏ విధంగా అయితే పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి వారికి వారే నిధులు సమకూర్చుకొని పనిచేస్తూ ఉన్నారో యూనివర్సిటీలో ఉన్న అన్ని విభాగాలు కూడా ఇదే రకంగా పూర్వ విద్యార్థుల సహాయంతో అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. విసి రాజనీతి శాస్త్ర అధ్యాపకులను అభినందించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ సూచనలకు అనుగుణంగా పే బ్యాక్ సొసైటీ అనే నినాదాన్ని అందుకొని పూర్వ విద్యార్థులందరూ ముందుకు రావడం అభినందనీయమని రాజనీతి శాస్త్రం నా స్వంత డిపార్ట్మెంట్ అయినందుకు నాకు చాలా గర్వంగా ఉందని, అధ్యాపకుల సమస్యలు తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆచార్య మనోహర్, ఆచార్య సురేష్‌లాల్, జితేందర్ రెడ్డి, డాక్టర్.జి.కృష్ణయ్య, ప్రొఫెసర్ జి వీరన్న, ప్రొఫెసర్ కె రఘురాం రెడ్డి, హరిప్రసాద్, వడ్లకొండ సత్యనారాయణ, నాగరాజు వాడపల్లి, సారంగపాణి, ఇండ్ల నాగేశ్వరరావు, చిర.రాజు, స్కాలర్స్ శంకర్, ప్రశాంత్, బి సురేష్, ప్రసాద్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

**నిందితుల నుండి కారు, సెల్ ఫోన్ సీజ్..**

**ఆరు గంటల్లో కేసును చేదించిన కాటారం పోలీసులు..**

**కేసు చేదించిన పోలీసులను అభినందించిన కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి**

**ఇన్ స్టాగ్రామ్ లో పరిచయం తోనే మైనర్ బాలిక కిడ్నాప్ ఉదంతం..**

**మైనర్ బాలికలను ఇబ్బంది పెడితే నిర్భయ చట్టం ప్రకారం చర్యలు**

**కాటారం సిఐ నాగార్జున రావు**



*కాటారం, మార్చి 9, ప్రభాతవార్త*




కాటారం గ్రామం నుండి కారులో మైనర్ బాలికను ఇద్దరు వ్యక్తులు శనివారం అపహరించుకొని పోయినారనే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సీఐ ఈ.నాగర్జున రావు ల ఆదేశానుసారం ఎస్ఐ అభినవ్ అద్వర్యంలో రెండు టీంలను ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ద్వార కారుని గుర్తించి, హైవే మీద వున్న పోలీసు స్టేషన్ లను అప్రమత్తం చేయడంతో పాటు టెక్నాలజీని ఉపయోగించి కిడ్నప్ చేసిన వారిని తొర్రూరు పోలీసుల సహాయంతో పట్టుకోగా, అందులో కిడ్నాప్ గురైన మైనర్ బాలికతో పాటు ఇంకో ఇద్దరు వ్యక్తులు ఉన్నారని తెలిపారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగ ఏ1గా సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం మల్కాపురం గ్రామానికి చెందిన పొల్ల వేణు అని తెలిపి తనకు ఆ మైనర్ అమ్మాయి ఇంస్టాగ్రామ్ ద్వారా పరిచయం అని తెలిపి మైనర్ అమ్మాయిని కిడ్నాప్ చేసుకొని పోయి పెళ్లి చేసుకుందాం అని మాయ మాటలు చెప్పి కారులో ఎక్కించుకొని తీసుకుపోతున్నానని తెలిపినట్లు పేర్కొన్నారు. మరొక వ్యక్తి ఏ 2 సూర్యాపేట జిల్లా నూతకల్ మండలం మిర్యాల గ్రామానికి చెందిన పొన్న దిశాంత్ !! నాగరాజు అని తెలిపి తన స్నేహితుడు పొల్ల వేణు కోసం తీసుకుపోయే అమ్మాయి మైనరని తెలిసి కూడా తనకు సహకరించవచ్చినాడని తెలిపినారు. వారి వద్ద నుండి టిఎస్ 06 యుసి 8468 గల కారు, ఒక సెల్ ఫోన్ ను సీజ్ చేసి వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నాగార్జున రావు తెలిపిన ప్రకారం.. మైనర్ బాలికల విషయంలో ఎవరైనా ఇబ్బంది పెడితే వారిపై నిర్భయ చట్టం ప్రకారం కఠినంగా శిక్షి ంచడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సోషల్ మీడియా లో ఇష్టానుసారంగా అసత్య ప్రచారం, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఇట్టి కేసు లో చాకచక్యంగా వ్యవహరించి గంటల వ్యవధిలో కేసుని ఛేదించిన సీఐ నాగార్జున రావు, ఎస్ఐ అభినవ్ తో పాటు ఐటీ కోర్ పిసి వేణు, సైబర్ వింగ్ పిసి స్వామిగౌడ్, పీఎస్ సిబ్బంది పిసి జంపన్న, పిసి లక్షి ్మరాజ్, పిసి లవన్, హోమ్ గార్డ్ తిరుపతి, ఉమెన్ పిసి రజిని లను, కేసు చేదించిన మిగతా సిబ్బందిని కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి అభినందించారు.